# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 16, ఏప్రిల్ 2023 16 పేజీలు






2లో...

## యోగా ద్వారా మంచి ఆరోగ్యం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు**

భువనగిరి ప్రభాతవార్త:
యోగా ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,

### రంజాన్ వేళలు


ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 33





## గొర్రెల పంపిణీకి కార్యాచరణ సిద్ధం

**లబ్దిదారుల్లో చిగురిస్తున్న ఆశలు**

గుండాల, ప్రభాతవార్త :
అధికారుల బృందం లబ్ధిదారులతో కలిసి వెళ్ళి జీవాలు తీసుకొచ్చేందుకు మార్గం సుగమం చేశారు. ఐదేళ్ళుగా నాన్చి .. ఎట్టకేలకు కొలిక్కిరావడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. పథకం యూనిట్ విలువ పాతది రూ.1.25 లక్షలు ఉండగా ప్రస్తుతం వాటి రూ.1.75 లక్షలకు పెంచారు. గతంలో లబ్ధిదారుడి భాగస్వామ్య వాటా రూ.31, 250 ఉండగా ప్రస్తుతం వాటా ధనంగా రూ.43,750గా ప్రభుత్వం నిర్ణయించింది.

2 లో..



## అటకెక్కిన భూసార పరీక్షలు

**మూడేళ్లుగా మట్టి నమూనాల ఊసేలేదు**

**ఏప్రిల్, మే నెలలు భూసార పరీక్షలకు అనుకూలం**

ప్రభాతవార్త-నల్లగొండ
రైతు అధిక దిగుబడి పొందాలన్నా ఎరువుల వాడకం తగ్గించాలన్నా..మట్టి స్వభావం తెలుసుకోవాలన్నా..ఏ భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలి తదితర సందేహాలకు భూసార పరీక్ష ద్వారానే సాధ్యం. జిల్లాలో ఈ పరీక్షలు 2021 వరకు నిర్వహించారు. మూడేళ్లుగా పట్టించుకునేవారు కరువయ్యారు. మట్టి నమూనాల సేకరణ ఊసేలేదు. ఇక రైతులకు తమ సాగు భూమిలో సూక్ష్మ పోషకాల లోపాలు గుర్తించే వీలులేకుండా పోయింది. ఈసారైనా భూసార పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. గతంలో భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించేవారు. వారే మట్టి నమూనాలను సేకరించి

2 లో..

## శ్రమకు.. దక్కని ఫలితం

**కొనసాగుతున్న పది జవాబు పత్రాల మూల్యాంకనం**

**ఒక్కొక్క పేపర్‌కు రూ. 10 చెల్లింపు**

**టిఎ, డిఎకు నోచని ఉపాధ్యాయులు**

**దూరాభారమైన మూల్యాంకన కేంద్రం**

నడిగూడెం, ప్రభాతవార్త
10వ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 11న, వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు 12న ముగిశాయి. ఫలితాలను త్వరగా ప్రకటించాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 13న 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు నిత్యం నల్లగొండ వెళ్లి జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి వస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యాయులు భువనగిరి జిల్లా కేంద్రంలోనే మూల్యాంకనం కొనసాగిస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో నల్లగొండ వెళ్లి రావాలంటే ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేళ్లచెరువు, చింతలపాలెం తదితర మారుమూల మండలాల నుండి నల్లగొండ వెళ్లి రావడం ఉపాధ్యాయులకు దూర బారమైంది. కనీసం డిఎ, టీఎలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో ఎంతో మంది ఉపాధ్యాయులు మూల్యాంకనానికి వెళ్లేందుకు ఇష్టపడకపోవడంతో విద్యాశాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసేందుకు కూడా సిద్దపడ్డారు. షోకాజ్ నోటీసులు ఇస్తారేమోనని భయాందోళనకు గురైన ఉపాధ్యాయులు



2 లో..

## ఆటోను ఢీకొన్న లారీ

2లో...

**ఒకరు మృతి, 14మందికి గాయాలు**

## యాసంగి ధాన్యం కొనుగోలుపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు



2లో...

డిఎస్ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
యాసంగి 2022 23 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన

## అటకెక్కిన భూసార పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రయోగశాల(ల్యాబ్)కు పంపించి ఏ పంటు వేసుకోవాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలి. ఇతర సూచనలు చెప్పేవారు. ప్రస్తుతం వేసవి దుక్కులు దున్నుకునే సమయం ఆసన్నమైంది. కానీ, భూసార పరీక్షలు చేసేవారు కరువయ్యారని రైతులు వాపోతున్నారు.

**రైతు వేదికలు కట్టి..కిట్లు ఇచ్చినా..**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ సేవలను రైతులకు మరింత చేరువ చేసేందుకు ప్రతి క్లస్టర్లలో రూ.లక్షలు వెచ్చించి రైతు వేదికలు నిర్మించింది. ఆయా రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను అందుబాటులో ఉంచడంతో పాటు భూసార పరీక్షలు చేయించేలా 100చొప్పున కిట్లను పంపిణీ చేసింది. సాగుభూముల్లో నమూనాలు సేకరించి భూసార పరీక్షలు అనంతరం ఫలితాలను రైతులకు తెలియజేసేవారు. అయితే ప్రారంభంలో అందించిన రసాయనాల సరఫరా మూడేళ్ల నుంచి నిలిచిపోవడంతో రైతువేదికల్లో భూసార పరీక్షల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.

**అవగాహన లేకుండా ఎరువుల వాడకం..**

నేలలపై అవగాహన లేకుండానే అనేకమంది రైతులు ఎరువులు వాడుతున్నారు. ఫలితంగా పెట్టుబడి పెరిగి, తగినన్ని పోషకాలు చేరక నేల నిస్సారమవుతోంది. అయితే పంట ఎదుగులలో లోపం కనిపించి, దిగుబడులు తగ్గుతున్నట్లు గమనించే అన్నదాతలకు భూసార పరీక్షలు చేసుకునేందుకు ఏప్రిల్, మేనెలలు అనుకూలంగా ఉంటాయి.

**మూడింటికే ప్రాధాన్యం..**

ప్రతి పొలంలో రైతు..నత్రజని, భాస్వరం,పొటాష్ ఎరువులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మూడే కాకుండా 16రకాల సూక్ష్మధాతు పోషకాలుంటేనే మొక్క ఎదుగుతలకు దోహదపడుతుంది. ఇందులో కూడా జింకు, బోరాన్, మాంగనీస్, ఐరన్, పాస్పరస్, పొటాషియం, నైట్రోజన్, కాల్షియం, కాపర్, సల్ఫర్, మెగ్నీషియం, క్లోరిన్, కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్ వంటివి అవసరమవుతాయి. అన్ని నేలల్లో ఇవన్ని సమానంగా ఉండవు. అందుకే గతంలో ప్రభుత్వం ఏటా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో 10ఎకరాలకు ఒక నమూనా, వర్షాధారిత ప్రాంతాల్లో 25ఎకరాలకు ఒక నమూనా సేకరించడం లక్ష్యంగా పెట్టుకుని నివేదికలిచ్చేది. కానీ అందుకు అనుగుణంగా ఎరువులు వినియోగిస్తున్నారా? లేదా? అనేది పట్టించుకోలేదన్న విమర్శ ఉంది. ప్రస్తుతం విస్తరణాధికారులు అందుబాటులో ఉండటంతో ప్రతి రైతు నేల స్వభావాన్ని గుర్తించే వెసులు బాటు ఉంది.

**అన్నదాతలకు తీవ్ర నష్టం..**

ప్రతి జిల్లాలో ఒక భూసార పరీక్ష కేంద్రం ఉంది. గతంలో మాదిరిగా ప్రభుత్వం వ్యవసాయ శాఖకు ప్రత్యేకంగా ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించకపోవడంతో ఆశాఖ అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదు. స్వచ్ఛందంగా రైతులు ముందుకొచ్చి కోరితే తప్ప పరీక్షలు చేసే పరిస్థితి లేదు. భూసార పరీక్షలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో క్షేత్రస్థాయిలో అన్నదాతలకు తీవ్రనష్టం వాటిల్లుతోంది.

**ఆదేశాలు వస్తే పరీక్షలు చేస్తాం..**

మూడేళ్ల నుంచి భూసార పరీక్షలు నిర్వహించే రసాయినాల సరఫరా నిలిచిపోయింది. దీంతో మట్టి నమూనాలను సేకరించడం లేదు. దీంతో పరీక్షలు జరగడం లేదు. రైతులు ప్రత్యేకంగా పరీక్షలు చేయించుకునేందుకు ముందుకొస్తే మట్టి నమూనాలను తీసుకుని భూసార పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే భూసార పరీక్షలు నిర్వహించే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీకి సిద్ధమైన కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి..)

ఐదేళ్ళుగా పంపిణీ ప్రక్రియ కదలకపోవడంతో ధరఖాస్తుదారుల్లో నిరుత్సాహం నెలకొంది. భాగస్వామ్య వాటాకట్టిన కొంతమంది లబ్ధిదారులు తమ డబ్బులు వాపసు తీసుకున్నారు. సర్కారు కొత్త మార్గదర్శకాలు ఇచ్చి ఏడు నెలలు గడుస్తున్నాయి. గతంలో మాదిరిగానే 20 గొర్రెలు, 1 పొట్టేలు అందించడంతో పాటు డీడీలు కట్టిన వారికి తొలి ప్రాధాన్యమివ్వడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గొల్ల, కుర్మ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 2017 జూన్‌లో గొర్రెల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు సూచించారు. దీంతో జిల్లాలో ఆ దిశగా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఉమ్మడి జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీకి 67,949 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. రెండు విడత గొర్రెల పంపిణీకి సన్నాహాలు ఇంటింటికి వెళ్ళి పరిశీలన రెండో విడత గొర్రెల పంపిణీకి ఎంపికైన లబ్ధిదారులను ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయనున్నారు. ఒక వేళ లబ్ధిదారులు చనిపోతే నామినీగా భార్య లేదా కుమారులను ఎంపిక చేస్తారు. మరో పక్షం రోజుల్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆశలు చిగురిస్తున్నాయి. పారదర్శకతకు ఈ సారి జీపీఎస్ సౌకర్యమున్న వాహనాల్లోనే వీటి రవాణా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. యాదాద్రి జిల్లాలో 13,037 మంది లబ్ధిదారులకు, నల్గొండ జిల్లాలో 37,258 మంది లబ్ధిదారులకు, సూర్యాపేట జిల్లాలో 17,654 మంది లబ్ధిదారులకు రెండవ విడత గొర్రెలు అందాల్సి ఉంది.

## యోగా ద్వారా ఆరోగ్యాన్ని సాధించవచ్చు

యాదాద్రి భువనగిరి, ఎయిమ్స్, బీబీ నగర్, యాదాద్రి భువనగిరి ఆరోగ్య, వైద్య శాఖ, భువనగిరి న్యావాదుల సంఘం, రోటరి క్లబ్, భువనగిరి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు, వైద్య శిబిరం కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య, డిప్యూటి డిఎంహెచ్ఓ శిల్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటమ్‌రాజు, డాక్టర్ అశ్వినికుమార్ సిపిఆర్ సిస్టమ్ ద్వారా గుండెపోటు వచ్చిన వ్యక్తిని ఏవిధంగా కాపాడాలి అనే అంశంపై కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమములో వాసుదేవ రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నిర్వహకులు యోగ సాధన ద్వారా దేహాన్ని, మనస్సును స్థిమితం చేసుకొని ఆరోగ్యంగా జీవించవచ్చని, తద్వార దైనందిన జీవితములో ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి కే.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ డి.నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, డిప్యూటి డిఎంహెచ్ ఓ శిల్ప, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, రోటరి క్లబ్ అధ్యక్షులు బందారి శ్రీనివాసరావు, కార్యదర్శి కర్నే నరసింగరావులు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులలో ప్రతీ ఒక్కరు మానసిక వత్తిడిలో ఆరోగ్యంపై అశ్రద్ధ వహించడం వంటి కారణాల వలన తీవ్ర అనారోగ్యానికి గుఐరి అవుతున్నా రని తెలుపుతూ, ఈనెల ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ నుండి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రవాంతి, డాక్టర్ మూల్యాంక, డాక్టర్ అశ్వినికుమార్, డాక్టర్ మురళీమోహన్, ఎయిమ్స్ వైద్యశాల, బీబీనగర్ నుండి డాక్టర్ భార్గవ్‌రామ్, డాక్టర్ కావ్యశ్రీ, డాక్టర్ సంకల్ప, స్టాఫ్ నర్సులు, ఆశ వర్కర్లు, వైద్యులు, న్యాయమూర్తులకు, న్యావాదులకు, న్యాయవ్యవస్థ ఉద్యోగులు, కోర్టుకు హాజరైన కక్షిదారులు మొత్తంగా దాదాపు 150 మందికి వైద్య సేవలు అందించటమే కాక మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ అయిడ్ కౌన్సెల్ జి.శంకర్, భువనగిరి న్యాయవాదుల సంఘం కార్యదర్శి ఏ.రాజశేఖర్‌రెడ్డి, సభ్యులు, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు దక్కని ఫలితం

(మొదటి పేజీ తరువాయి..)

మూల్యాంకనానికి వెళ్లక తప్పలేదు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు చేసిన విన్నపాలు అమలుకు నోచుకోలేదు. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఎండ తీవ్రత, మరో వైపు టిఎ, డిఎలు ఇవ్వకపోవడం ఉపాధ్యాయులను ఆవేదనకు గురి చేస్తుంది. ఒక్కొక్క జవాబు పత్రం మూల్యాకనం చేస్తే కేవలం రూ.10 మాత్రమే చెల్లిస్తున్నారు. రోజుకు 36 జవాబు పత్రాలు మూల్యాంకనం చేయాలి. ఉదయం 18, మధ్యాహ్నం తరువాత 18 జవాబు పత్రాలు మూల్యాంకనం చేస్తే రోజుకు రూ. 360 చెల్లిస్తారు. దూర ప్రాంతాల నుండి నల్లగొండకు జవాబు పత్రాల మూల్యాంకనం చేసేందుకు వచ్చే ఉపాధ్యాయులకు రోజు వారీ వచ్చే రెమ్యునరేషన్ రవాణా ఖర్చులకే సరిపోతుంది. దీంతో ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఒక్క జవాబు పత్రం మూల్యాంకనానికి కేవలం రూ. 10 చెల్లించడం అన్యాయమంటున్నారు. ఇదిలా ఉండగా మూల్యాంకనం చేసే కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజు రోజుకు ఎండలు పెరుగుతుండడంతో అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలో 18 మూల్యాంకన కేంద్రాలు ఈ ఏడాది ఏర్పాటు చేశారు. సబ్జెక్ట్ టీచర్స్‌కు రెండు, మూడు రోజులు ముందుగానే మూల్యాంకనానికి రావాలని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పలు జిల్లాల్లో వ్యాల్యుయేషన్‌కు వెళ్లలేని పలువురు ఉపాధ్యాయులు మెడికల్ సర్టిఫికెట్లు తెచ్చి దుమ్మా కొట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ విధంగా వ్యవహరించే ఉపాధ్యాయులకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. ఉపాధ్యాయులు రాకపోతే మూల్యాంకనం సకాలంలో పూర్తి కాదు. తద్వారా ఫలితాల ప్రకటనలో కూడా జాప్యం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే అధికారులు, ఉపాధ్యాయులు మూల్యాంకనానికి తప్పనిసరిగా హాజరు కావాలని చర్యలకు పూనుకున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 8:30 గంటలకే ఉపాధ్యాయులు మూల్యాంకన కేంద్రాలకు చేరుకోవాలి. సాయంత్రం 5 గంటల వరకు అక్కడే ఉండడంతో శ్రమ ఎక్కువ అవుతుందని, ఆశించిన ఫలితం కలగడం లేదని వారు వాపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంది. ఆన్‌లైన్ మూల్యాకనం ప్రవేశపెడితే బాగుంటుందని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. మూల్యాంకన కేంద్రాలలో సూపర్‌వైజర్లు, క్యాంపు ఆఫీసర్లు, పరిశీలకులు, అసిస్టెంట్ ఆఫీసర్స్ తదితరులను నియమించారు. దిద్దిన జవాబు పత్రాలను వారు రెండు, మూడు సార్లు పరిశీలిస్తారు. మార్కులను సైతం లెక్కిస్తారు. లోపాలు ఉంటే సవరించేలా చర్యలు చేపట్టారు. అనంతరం మూల్యాంకనం చేసిన జవాబు పత్రాలను ఎస్ఎస్‌సి బోర్డుకు పంపుతారు. ఆ తరువాత ప్రక్రియ పూర్తిగావించి ఫలితాలను విడుదల చేస్తారు. ఈ క్రమంలోనే 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ముమ్మరంగా సాగుతుంది. సాధ్యమైనంత తొందరలో ఫలితాల విడుదలకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ

### ఒకరు మృతి, 14మందికి గాయాలు

**హుజూర్‌నగర్ టౌన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



పట్టణంలోని లింగగిరి రోడ్డులో శనివారం ఆగివున్న ఆటోను లారి ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, 14మంది గాయపడ్డారు. హుజుర్‌నగర్ ఎస్ఐ వెంక టరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హుజుర్‌నగర్ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ మే స్త్రి వద్ద పనిచేస్తున్న హమాలీ కూలీలు ఉదయం ట్రాలి ఆటోలో రామలక్ష్మీపు రం గ్రామానికి పనికోసం వెళ్లేందుకు ఆటో ఎక్కుతుండగా వెనుకనుంచి వస్తున్న లారీ అతివేగంగా వచ్చి అదుపుతప్పి ఆగివున్న ఆటోను ఢీకొట్టింది. ఈప్రమాదంలో అక్కడికక్కడే గుల్జార్ అనే వ్యక్తి మృతి చెందగా 14మంది హమాలీలకు తీవ్రగాయాలయినట్లు ఆయన తెలిపారు. గాయపడిన వ్యక్తులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## యాసంగి ధాన్యం కొనుగోలుపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

కంట్రోల్ రూమ్‌ను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) భాస్కర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064కు ఫోన్ చేసి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన సమస్యలు తెలుపవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైస్‌మిల్లులు యందు కాని ఎటువంటి సమస్యలు తలెత్తిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలిపిన వెంటనే సమస్యను నమోదు చేసుకొని సబంధిత అధికారి దృష్టికి తీసుకవెళ్లి సమస్య పరిష్కారం చేయనున్నట్లు వెల్లడించారు. కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పని చేస్తుందని కంట్రోల్ రూమ్‌లో పౌరసరఫరాల శాఖ, వ్యవసాయశాఖ, సహకారశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ సిబ్బంది ఉంటారని తెలిపారు. జిల్లాలో పిఏసిఎస్ ద్వారా 151, ఐకేపి ద్వారా 121 మొత్తం 272 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు గాను ఇప్పటికే ఐకేపి 82, పిఏసిఎస్ 55 మొత్తం 137 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ట్యాబ్ ఎంట్రీలు కూడా ఆన్‌లైన్‌లో నమోదుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు కూడా వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ యాసంగి సీజన్ నందు 8లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేసినట్లు, 272 కొనుగోలు కేంద్రాలకు 109 రైస్‌మిల్లులు ట్యాగింగ్ చేసినట్లు కొనుగోళ్లకు సంబంధించి రైతు వారీగా ట్యాబ్ ఎంట్రీ ఆన్‌లైన్‌లో ఓపిఎంఎస్ ద్వారా చేయటానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డియం నాగేశ్వర్‌రావు, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి.సుచరిత, మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

**పిఏసిఎస్ కేంద్రాల ట్యాబ్ ఆపరేటర్‌లకు శిక్షణ:**

పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ట్యాబ్ ఆపరేటర్‌లకు ట్యాబ్ ఎంట్రీలు నమోదుపై జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ కొనుగోళ్లకు సంబంధించి రైతు వారీగా ట్యాబ్ ఎంట్రీలు ఆన్‌లైన్ ఓపిఎంఎస్‌లో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ నమోదు ప్రతి రోజు జరిగేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అధనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డియం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు అడిగే దమ్ము ధైర్యం బిఆర్ఎస్‌కే ఉంది

**... మాబలం ,బలగం గులాబి దండే**

**... పారదర్శకతకు తెలంగాణ పెట్టింది పేరు**

**....ఎమ్మెల్యే రవీంద్రకుమార్**





*చింతపల్లి,15ఎప్రిల్, ప్రభాతవార్త:*

ఓట్లు అడిగే దమ్ము ధైర్యం ఒక్క బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ స్పష్టం చేశారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్‌లోజరిగిన చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నేతృత్వంలో అటు అభివృద్ధి , ఇటు సంక్షేమం పరుగు పెట్టడం గులాబి శ్రేణులకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. గులాబి శ్రేణుల త్యాగం ఉధ్యమంతోటే మొదలైందని,అది ఇప్పటికి కొనసాగుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగాఅమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలన్నారు. కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం, బలగం అని అన్నారు. బిజెపి శ్రేణులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా,మహిళా అధ్యక్షురాలు సుమతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు నట్వ గిరిధర్, మాస బాస్కర్, బాదేపల్లి పులిరాజు, ఉడుత అక్రం యాదవ్ , కుంభం శ్రీశైలం,పూల యాదయ్య, కేశగోని రవీందర్, చింతకుంట్ల విజయ్, దండేటికార్ ప్రసాద్, నిరంజన్, కాలిద్, ఆంజనేయులు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:*



హైదరాబాద్‌లో 125 అడుగు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని అవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అధ్వర్యంలో శనివారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఇరిగి పెద్దులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని భారతదేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డులో అన్ని వర్గాల ప్రజలు గర్వించదగ్గ విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అవిష్కరించారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, పిడిగం నాగయ్య, చెరుపల్లి ముత్యాలలు, మడుపు వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, దూళిపాల రామచంద్రయ్య, బందిలి సైదులు, పోతుగంటి తిరుమలన, బాసిరెడ్డి భార్గవిశ్రీనివాస్‌రెడ్డి, పగడాల పెద్దిరాజు, సైదాచారి, కొరేపాక మారయ్య, తుడుం రాకేష్, రావులపాటి లింగయ్య, చెరుకుపల్లి చంద్రేశఖర్, రావులపాటి వెంకటయ్య, పోతేపల్లి సత్తయ్య, సింగారపు మహేష్, సంకటి వెంకటేశ్వర్లు, కేతేపల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల అక్రమ రవాణాను అరికట్టాలి

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:*




చిన్నారుల అక్రమ రవాణాను అరికట్టాలని సీడీపీవో గంధం పద్మావతి, అనుముల వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్ అన్నారు. శనివారం అనుముల ప్రాజెక్టు పరిధిలోని అనుముల తండాలో స్వరక్షా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలు సురక్షితంగా ఉండాలని, మానవ అక్రమ రవాణాకి గురికాకుండా ఉండాలని, లైంగిక నేరాల నుంచి ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా గుర్తించబడిన ప్రజ్వల అనే స్వచ్ఛంద సంస్థ పోరాడుతుందనన్నారు. ప్రతి మూడవ శనివారం స్వరక్ష డే కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పిసుతన్నట్లు తెలిపారు. చదువు, అత్మస్థైర్యం, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత కాపాడుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కమ్యూనిటీని ప్రేరింపడంచం, అలాగే చిరుధాన్యాలపై, బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రమాదేవి, మోతీలాల్, అంగన్‌వాడీ టీచర్స్ కవిత హానిమి, సుజాత, మంజూల, పద్మమ్మ, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ


*అనంతగిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*




కేరళ సాంప్రదాయ ఉగాది విషు పండుగ పర్వదినం, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన శుభసందరాభ్న్ని పురస్కరించుకుని అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ వ్యవస్థాప అధ్యక్షులు రాజ్ దేశ్‌పాండే సూచన మేరకు జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో శనివారం మండల కేంద్రంతో పాటు చనుపల్లి, అమీనాబాద్, మొగలాయికోట గ్రామాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి. వీరయ్య, మహాలక్ష్మయ్య, జగిని ప్రసాద్, మండల అధ్ యక్షులు యరసాని మన్మధకుమార్, అమీనాబాద్ సర్పంచ్ కోటేశ్వరరావు, చనుపల్లి సర్పంచ్ గురవయ్య, మొగలాయికోట ఉపసర్పంచ్ వీరబాబు, కక్కిరేణి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అనుముల టౌన్ ప్రధాన కార్యదర్శిగా చిట్టిమళ్ల శ్రీనివాస్

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:*



బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అదేశానుసారం బీజేపీ అనుముల కమిటీ టౌన్ ప్రధాన కార్యదర్శిగా చిట్టిమళ్ల శ్రీనివాస్‌ను నియమించారు. ఈసందర్భంగా చిట్టిమళ్ల శ్రీనివాస్‌కు శనివారం నియమాక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నంద్యాల ప్రవీణ్, అనుముల మండల ప్రెసిడెంట్ బైరబోయిన శంకర్, అనుముల మండల ప్రధాన కార్యదర్వి పట్నం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

*నేరేడుచర్ల ఏప్రిల్ 15 ప్రభాతవార్త*



వాసవిక్లబ్ అంతార్జాతీయ అధ్యక్షురాలు గాయత్రి రంగ ప్రకాశ్ వివాహాదినోత్సవ వేడుకలను శనివారం వాసవి,వనితక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. 5గురు నిరుపేద గర్భిణీ మహిళలకు చీరె,సారెలతో పాటు ప్రోటీన్ కిట్లు అందించి శ్రీమంతం వేడుకలు సంప్రదాయబద్ధంగా జరిపించారు. మరో నిరుపేద వృద్ధురాలికి 25కేజీల బియ్యం పంపిణి చేశారు. అంతకుముందు కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్‌నేషనల్ పో గ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణ క్యాబినెట్ రా జాయంట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాస వి, వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్య, కోశాధికారులు ఈగ భాగ్యలక్ష్మి, పోలిశెట్టి అశోక్, మాజి జోన్ చైర్మన్‌లు కందిబండ శ్రీనివాసరావు, గెల్లి మహాలక్ష్మి సభ్యులు రేపాల రాజ్యలక్ష్మి, గరిణ ప్రసాద్, గరిణ జ్యోతి, తడకమళ్ల పరమేశం, పోతుగం టి సత్యనారాయణ, గరిణ వాసు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

*చందంపేట,15ఎప్రిల్,ప్రభాతవార్త:*



చందంపేట మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం ఎంపిపి పార్వతి చందునాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపిడివో రాములునాయక్ మాట్లాడుతూ ఎంపిటిసిల ఫోరంలేకపోవడంతో ఈ సమావేశం వాయిదా వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి మల్లయ్య, కోటి, రజిత, రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ నెంబర్ ఎండి సాదిక్, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని తెలగరామయ్యగూడెం, ముకుందాపురం గ్రామాల్లో పాక్షికంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు ట్రాన్స్‌కో ఇఏ పందిరి శ్రీనివాస్ శనివారం తెలిపారు. ముకుందాపురం, తెలగరామయ్యగూడెం 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలలోని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల ను నరికివేసే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈరెండు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో ఉదయం 8గంటలనుంచి మద్యాహ్నాం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మజ్జిగ పంపిణి చేస్తున్న అయ్యప్ప భక్తులు

*నేరేడుచర్ల ఏప్రిల్ 15 ప్రభాతవార్త*



శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకుని అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్ష ప్రచారసమితి ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్లలో 5వందల మందికి మజ్జిగ పంపిణి చేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు చిన్నపల్లి శ్రీను, ఐల శ్రీను, గురవయ్య, శ్రీను, సురేష్, అజిత్‌రెడ్డి, నర్సింహ, కృష్ణ య్య, సత్యనారాయణరెడ్డి, సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో యువత ఉన్నత లక్ష్యాలు సాధించాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రా - తెలంగాణ రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా బడుగు బలహీనవర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగకూడదనే ఉద్దేశ్యంతో వారికి ఖచ్చితమైన భరోసాను, భవిష్యత్‌ను ఇచ్చేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా వేల కోట్ల రూపాయలతో ఎన్నో, సంక్షేమ అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి, సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు అమర బోయిన శ్రీనివాస్ యాదవ్, కొండపల్లి ఆంజనేయులు, ఎల మర్తి రాము, ఉపేందర్, మాజీ సర్పంచ్ రామారావు, అ ంబేద్కర్ యూత్ అధ్యక్షుడు నాగేంద్రబాబు, దళిత నాయకులు సడపంగి రవికుమార్, వెంకట్, మిర్యాల అంజయ్య, దళిత సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం

కోదాడ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసుగు చెంది తీవ్ర నిరాశలో ఉన్నారని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. శనివారం పట్టణంలోని 29వ వార్డులో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు రాహల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల, మతాల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ప్రభుత్వాల కనులు తెరిపించేందుకు దేశ ప్రజలందరినీ ఐక్యం చేసేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో పాలన పట్ల ప్రజలు విసుగు చెంది తీవ్ర నిరాశలో ఉన్నారని, ఎన్నికలు



ఎప్పుడు వచ్చినా ప్రభుత్వాలకు బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, వంటిపులి వెంకటేష్, గరిణె శ్రీధర్, పాలూరి సత్యనారాయణ, బాల్‌రెడ్డి, గంధం యాదగిరి, పిడతల శ్రీను, బాగ్దాద్, ఖాజాగౌడ్, శ్రీనివాస్, బాజాన్, రజనీకాంత్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


కోదాడ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపిపి చింతా కవితారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ ఆవుల రామారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా దేశంలో ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనేఅమలు చేస్తున్నారన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గుండపునేని ప్రభాకర్‌రావు, సీఈవో మంద వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహాపురంలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా

మునగాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో శనివారం కోదాడ ఆర్‌టిసి డిపో వారి ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్ పాస్ శిబిరాన్ని గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కారింగుల నాగమణి సైదులు మాట్లాడుతూ దివ్యాంగులకు 50 శాతం రాయితీతో ప్రభుత్వం అందజేసే బస్‌పాస్‌లను, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ప్రభాకర్, ఆర్‌టిసి సిబ్బంది అబ్దుల్ పాల్గొన్నారు.

## బిఎస్పీ మండల అధ్యక్షుడిగా నూకల గోపాలస్వామి

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ప్రతిపాదన మేరకు పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా నూకల గోపాలస్వామి యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజికవర్గాల సమతుల్యతతో నియోజకవర్గ పార్టీ బలోపేతం అవుతుందని, బహుజనవాదం వేరే ఆధిపత్య పార్టీల గొడుగు కింద ఉండి చెబితే కాదని పూర్తిగా మోసపూరితం అని, బిఎస్పీ మాత్రమే బిసీ, ఎసీ ్, ఎస్టీ, మైనార్టీలతో పాటు అభ్యుదయ మానవతావాదులైన ఓసీలను కలుపుకుని రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసు్తందన్నారు.

## ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేసిన చీచీజూనియర్ పంచాయితీ కార్యదర్శులు

మునగాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తి అయినప్పటికీ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయకుండా ప్రభుత్వం ఇబ్బందు లకు గురి చేస్తుందని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పేర్కొన్నారు. ఈ నెల 28లోపు తమను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని లేని పక్షంలో సమ్మెకు వెళ్తామని వారు పేర్కొన్నారు. శనివారం మండలం లోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎంపిపి యలకా బిందు, ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయడంతో పాటు ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ క్రమబద్ధీకరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శులను క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలని, మరణించిన జూనియర్ పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, 317 జీవోతో నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర, స్పౌజ్ బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు.

## ఆత్మీయ సమ్మేళనమా? ప్రలోభ పన్నాగమా?

కోదాడ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఆత్మీయ సమ్మేళనం ముసుగులో అధికార పార్టీ పసందైన విందు భోజనం వడ్డించి ప్రజలను ప్రలోభ పెట్టే పన్నాగం చేస్తుందని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం కోదాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రెండవసారి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు. కోదాడ పట్టణంలో ఏడు వేల మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధరఖాస్తు చేసుకుంటే 560 మందికి కేటాయించామని చేతులు దులిపేసుకున్న అధికారులు నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు లబ్దిదారుల లిస్టు బయట పెట్టలేదని విమర్శించారు. కోదాడ పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వల్ల దుర్గంధం వ్యాపించి అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు చేపట్టిన ఆందోళనను పోలీసులతో బెదిరించి అణచివేశారే కానీ సమస్యను పరిష్కరించలేదని ఆరోపించారు. పలు సమస్యలతో సతమతమవుతున్న ప్రజలను ఆత్మీయ సమావేశం పేరిట వింధు భోజనాలు పెట్టి దృష్టి మళ్లించే ప్రయత్నాలను మానుకుని సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని అధికార పార్టీ నేతలకు హితవు పలికారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

మునగాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపిటిసి అమరబోయిన మట్టయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సూరేపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా సారెడ్డి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె నజీర్‌లను ఏకగ్రీంంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర ్భంగా నూతన అధ్యక్షుడు సూరేపల్లి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో పార్టీ పరంగా అందరినీ కలుపుకుపోయి కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయుటకు ప్రతి కార్యకర్తను సన్నద్ధం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాప్రతినిధిసపై పోలీసుల ప్రతాపం

### అంబేద్కర్ జయంతి రోజు ఎంపిటిసికి అవమానం

మునగాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ప్రజాప్రతినిధిపై పోలీసులు ప్రతాపం చూపించి అంబేద్కర్ జయంతి రోజు ప్రజాప్రతినిధిని అవమానించిన సంఘటన మండల పరిధిలోని తిమ్మారెడి ్డగూడెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొక్కిరేణి ఎంపిటిసి యర్రం శ్రీనివాస్‌రెడ్డిని మునగాల ఎస్ఐ లోకేష్ అడ్డుకుని పిడిగుద్దులు గుద్దడంతో తీవ్ర అవమానానికి గురైనట్లు శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిటిసి కావడంతో పార్టీ ఏదైనప్పటికీ ప్రోటోకాల్ ప్రకారం అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే ఎంపిటిసి నోటి నుండి జై భీమ్ అనే పదం గురించి ప్రస్తావించడంతో ఎస్ఐ ఎలాంటి ఆలోచన లేకుండా ఘర్షణ వాతావరణం నెలకొంటుందని ముందుగా ఊహించి ఎంపిటిసిగా ప్రోటోకాల్‌లో వచ్చిన విషయాన్ని పెడచెవిన పెట్టిన ఎస్ఐ ముఖంపై దాడి చేసి ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిపారు. దీంతో ఆయన మద్దతుదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను అడ్డుకోవడంతో దీనిపై చేసేదేమీ లేక సిఐ వీరరాఘవులు జోక్యం చేసుకుని ఎస్ఐ విషయంపై విచారణ చేపడుతామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. ఆగ్రహం చెందిన వారు జిల్లా ఎస్పీకి ఫిర్యాధు చేశారు.

## అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మునగాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో శనివారం ప్రీ స్కూల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేయడంతో పాటు వారిని ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేయడం అంగన్‌వాడీల కేంద్రాల కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా ఎస్‌కె రేష్మ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మండలంలో సిపిఐ ఇంటింటా ప్రచారం

**హాజరుకానున్న సిపిఐ జాతీయ నాయకులు**

డిండి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి లిఫ్టును పూర్తిచేసి దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆధ్వర్యంలో నేడు డిండి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు ఇంటింటికి సిపిఐ ప్రచార యాత్ర కార్యక్రమాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి హాజరై ప్రారంభించనున్నారని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి తెలిపారు.ఈ మేరకు శనివారం ఆయన డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే 14వ తేదీ వరకు బిజెపి కో హఠావో-దేశ్‌కో బచావో పేరుతో సిపిఐ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు దేవరకొండ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఇంటింటికి సిపిఐ నినాదంతో ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మండల నాయకులు, శాఖ కార్యదర్శులు,పార్టీ ప్రజాసంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరై ఇంటింటికి సిపిఐ ప్రచార యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# కన్నుల పండువగా అయ్యప్పస్వామి విషుపండుగ

కట్టంగూర్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ ఆలయంలో శనివారం ఉగాది విశు కని పండుగను కన్నుల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా హోమం, ప్రత్యేక పూజ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఉగాది విషు కని పండగ సందర్భంగా మండలకేంద్రంలోని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో 600 మజ్జిగ పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య విచ్చేసి మాట్లాడుతూ ఈ విశు కని పండుగను కేరళలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని స్మరించుకుంటూ హరిహరపుత్ర అయ్యప్ప సేవాసంస్థ వారి సౌజన్యంతో, కట్టంగూరు శ్రీసాయి మణికంఠ దేవాలయంలో, రహదారి వెంట వచ్చి వెళ్తున్న బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో బంగారు శిఖరం మాసపత్రిక సంపాదకులు పూల గురుస్వామి, హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ అధ్యక్షులు బజ్జూరి యాదయ్య,అఖిలభారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెందోట సోమయ్య,గండమల్ల అంతయ్య, పిల్లలమర్రి ఉపేందర్,బొడ్డుపల్లి రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

కట్టంగూర్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ ద్వారానే ప్రజలకు అన్నివిధాలుగా మేలు చేకూరుతుందని టిపిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు సుంకరబోయిన నర్సింహ పేర్కొన్నారు. శనివారం మండలంలోని భాస్కర్లబావి గ్రామపంచాయతీకి చెందిన 3వ వార్డు సభ్యులు బీపంకి శంకర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈసందర్భంగా వారికి కాంగ్రెస్‌పార్టీ కండువాను సుంకరబోయిన నర్సింహ కప్పి మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్నివిధాలుగా మోసం చేసిందని,ఈఎన్నికల్లో బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలుగౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్, బొజ్జ శ్రీను,గాదెపాక మధు,కత్తుల హరికృష్ణ,కత్తుల కాషయ్య,కత్తుల రాజశేఖర్, కత్తుల బిక్షం, బొజ్జ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్యదర్శుల క్రమబద్ధీకరణను ప్రారంభించాలి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

గ్రామ పంచాయితీ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం నాలుగేళ్ల పూర్తయినందున ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని పంచాయితీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మాడ్గులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, ఎంపిఓ రవికుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం 2019 ఏప్రిల్ 12న ప్రతి గ్రామ పంచాయితీకి ఒక కార్యదర్శి ఉండాలనే సంకల్పంతో 9355పంచాయితీ కార్యదర్శులను నియమించిందన్నారు. నోటిఫికేషన్ తదుపరి జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాల్సి ఉండగా జీవో నెంబర్ 26తో మరో ఏడాది పొడిగించినట్లు తెలిపారు. ఏప్రిల్ 12తో నాలుగేళ్ల పూర్తయిన కార్యదర్శులను సత్వరమే క్రమబద్ధీకరించాలని, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల పనికాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పంచాయితీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని కోరారు.



లేనట్లయితే ఈనెల 28 నుంచి సమ్మెకు వెళతామన్నారు. ఈ పంచాయితీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షులు షేక్ ఆసిఫ్, కోటిలింగం, ప్రభాకర్, నజీర్, షాకిర సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

చండూరు,15ఏప్రిల్, (ప్రభాతవార్త):

జాతీయ స్థాయి డ్రాప్ రో బాల్‌లో బంగారు,రజత పతకాలు సాధించిన గాంధీజీ పాఠశాల విద్యార్థులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. మార్చి 29నుండి ఏప్రిల్ 1వ రకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరిగిన జాతీయ స్థాయి డ్రాప్ రో బాల్ చాంపియన్‌షిప్ 2023 క్రీడా పోటీలలో రాష్ట్ర డ్రాప్ రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుక్సర్ ఉన్నిసా బంగారు పతకం సాధించగా , మహ్మద్ సైఫ్ రజతం సాధించాడు .వీరిని రాష్ట్ర క్రీడా శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్, పర్యాటక సాంస్కృతి మరియు క్రీడల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాలు హైద్రా బాద్‌లోని వారి కార్యాలయంలో విద్యార్థులను అభినందించి, శాలువాలు కప్పి,జ్ఞాపికలు అందజేశారు.రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని అభినందించారు. ఈ క్రీడను భవిష్యత్తులో అన్ని పాఠశాలలో, కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణనుఇచ్చిభవిష్యత్తులోఅనేకమంది క్రీడాకారులను తయారు చేస్తామన్నారు.



గ్రామీణ ప్రాంతాలలో గాంధీజీ విద్యాసంస్థలను నడుపుతూ మంచి క్రీడా కారులను తయారు చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని , కోచ్, డ్రాప్‌రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి మహ్మద్ రహమత్‌ను అభినందించారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ట్రస్మాజిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ రుక్సర్ ఉన్నిసా ఉత్తరాఖండ్ ,రాజస్థాన్ హర్యానా రాష్ట్రాలతో తలపడి మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిందని, మహ్మద్ సైఫ్ మహారాష్ట్ర, రాజస్థాన్ జట్లతో తలపడి మూడో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడని తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

డిండి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

డిండి మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం పదిగంటలకు ఎంపిపి డిండి ఎంపిపి మాధవరం సునీతాజనార్దన్‌రావు అధ్యక్షతన జరుగుతుందని డిండి ఎంపిడిఓ గిరిబాబు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని జడ్పీటిసి,ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

## సేవా సమితి చలివేంద్రం ప్రారంభం



కట్టంగూర్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి సేవా సంస్థ మరో ముందడుగు వేసి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసింది. గతంలో కరోనా సమయంలో హైవేపై అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి ఎంతో గుర్తింపును పొందింది. తాజాగా మండల కేంద్రంలో అండర్ పాసింగ్ ఎదురుగా శ్రీలక్ష్మీనారాయణస్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సంత నేపథ్యంలో దాదాపు 50 లీటర్ల మజ్జిగను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్‌శర్మ,రుద్రాభట్ల జితేందర్‌శర్మ,కోమటి భాస్కర్, బండారు అరుణ్,కాపుగంటి గోపి, కడవేరు మల్లికార్జున్, మీలా వేణు, సురిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చిరుమర్తి చేయూత



కట్టంగూర్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన గంటెకంపు గణేష్, ఈట్కూరి ముత్తయ్య ఇటీవల మృతిచెందగ విషయం తెలుసుకున్న చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌కుమార్ మృతుల కుటుంబాలకు చేయూత అందించారు. శనివారం కట్టంగూర్ ఎంపిపి ఉపాధ్యక్షులు గడుసు కోటిరెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి చిరుమర్తి ఫౌండేషన్ ద్వారా గణేష్ కుటుంబానికి రూ.10వేలతో పాటు 50కేజీల బియ్యం, ముత్తయ్య కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పున్నంరాజు సత్యనారాయణ, గద్దగూటి అంజనేయులు, కన్నెబోయిన నర్సింహ్మా, ముడుసు వెంకటరాములు, ఈట్కూరి విజయ్ కుమార్, ఖిఈట్కూరి మల్లికార్జున్, ఈట్కూరి రాజు, ఈట్కూరి సైదులు, పురుషోత్తం, శ్రీకాంత్, నిమ్మనగోటి శివ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్‌ను తొలగించాలి: ఆర్‌డివోకు వినతి

దేవరకొండ,15 ఏప్రిల్,(ప్రభాతవార్త):



నేరేడుగొమ్ము తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్‌ను విధులనుండి తొలగించాలని బిఆర్ఎస్ యువజన విభాగం నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు కుంభం నరేష్ శనివారం దేవరకొండ ఆర్‌డివో కార్యాలయ సిబ్బంది అయూబ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కళ్యాణ లక్ష్మి , షాదిముబారక్ పథకాల విషయంలో తహసీల్దార్ కార్యాలయంలో ఫైలు కదలాలంటే పైసలు ఇవ్వందే ఫైలు కదిలేదిలేదని ఆపరేటర్ పేద ప్రజలను ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. లబ్దిదారులనుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని,దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని,ప్రభుత్వ పథకాలలో కూడా అక్రమ వసూలు చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఆపరేటర్‌ను తక్షణమే విధులనుండి తొలగించాలని,శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు బూతరాజు అనిల్, బక్కతట్ల రామాంజనేయులు,బొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావు పర్యటనను జయప్రదం చేయాలి : బిఆర్ఎస్

<u>చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>

గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణను మోడల్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఈ నెల 18న చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు, బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను జయప్రదం చేయాలని కోరుతూ చౌటుప్పల్ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం శనివారం గిర్కాటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయడం కోసం గ్రామాల నుంచి ప్రజల సమీకరణ తదితర అంశాలపై పార్టీ శ్రేణులను కార్యోన్ముకులను చేసి విజయవంతం చేయాలని పలువురు నాయకులు సూచించారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ మాజీ



చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, శాఖా గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, బిఆర్ఎస్ ప్రతినిధులు చిన్నం బాలరాజు, ఆల్మాసిపేట కృష్ణ, బొంగు జంగయ్య గౌడ్, గుండెబోయిన వెంకటేశం, కానుగుల వెంక టయ్య, బొమి మ్రెడ్డి వెంకట్‌రెడ్డి, బొడిగె ఆనంద్, జాల మల్లేశం, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, తడక కిరణ్, బొడిగె బాలక్రిష్ణ, కొరగోని లింగస్వామి, సుల్తాన్ రాజు, దొడ్డి లింగస్వామి, పోలోజు శ్రీనివాసచారి, ఎండి. ఖలీల్, పబ్బతి అంజనేయులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డికి ఘన సన్మానము

<u>చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>

కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. ఇటీవల జిల్లా కార్మిక విభాగం అధ్యక్షునిగా నియమితులైన మాధవరెడ్డిని శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి, మండల, మున్సిపల్ కమిటీల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, శాఖా గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ ప్రతినిధులు చిన్నం బాలరాజు, ఆల్మాసిపేట కృష్ణ, బొంగు జంగయ్యగౌడ్, గుండెబోయిన వెంకటేశం, కానుగు వెంకటయ్య,



బొమి మ్రెడ్డి వెంకట్‌రెడ్డి, బొడిగె ఆనంద్, జాల మల్లేశం, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, తడక కిరణ్, బొడిగె బాలక్రిష్ణ, కొరగోని లింగస్వామి, సుల్తాన్ రాజు, దొడ్డి లింగస్వామి, పోలోజు శ్రీనివాసచారి, ఎండి.ఖలీల్, పబ్బతి అంజనేయులు, ఢిల్లీ శంకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, లింగస్వామి, మల్లేశం, వెంకటేష్, మల్లందాసు సతీస్, లింగస్వామి, మల్లేశం, వెంకటేష్, యాదగిరి తదితరులున్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

<u>చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో కేరళ సాంప్రదాయం ప్రకారం అయ్యప్ప స్వామి జన్మదినం, ఉత్తర నక్షత్రము సందర్భంగా స్వామి వారికి విషు పూజ, మహా పడిపూజ కార్య క్రమాలను బొబ్బిళ్ల మురళి గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, రామాలయ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, అయ్యప్ప ఆలయ ప్రతినిధులు చింతల సాయిలు, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, అంతటి రాము, దేప అనిల్, సుదీర్‌కుమార్, ఎల్లుబెల్లి అనిల్, మలిగె శ్రీను, బొడ్డు రాజేదంర్‌రెడ్డి, కాంశెట్టి చంద్రశేఖర్, పెద్దగోని రమేష్‌గౌడ్, రాజురెడ్డి, మెండె మల్లేశం, మల్లికార్జున్, దేప రాజు, జిల్లా చంద్రం, కర్నాటి శ్యామ్, చొల్లేటి పాండురంగాచారి, ఆలయ అర్చకులు ఓంకార శాస్త్రి తదితరులున్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు చెక్క బాలకిషన్ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి

<u>చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చెక్క బాలకిషన్(45) శనివారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి స్థానిక ప్రభుత్వ ఆస్ప త్రిలో మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా బాలకిషన్ మృతి పట్ల బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి




నర్సింహాగౌడ్‌లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి మృతదేహంపై పూలమలలు వేసి నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను ప్రస్తుతించి ఆ కుటుంబానికి అండటా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

# మండల పరిషత్ ముందు దళిత సంఘాల నాయకుల ధర్నా

<u>సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>

హైద్రాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి దళిత, అంబేద్కర్ సంఘాల ప్రతినిధలను భాగస్వామ్యం చేయకపోవడానికి కారణాలను తెలపాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎంపిడిఓ కార్యాలయం ముందు దళిత సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధకలు మద్దతుగా సర్పంచు శికిలమెట్ల శ్రీహరి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు గుండమల్ల మల్లేశం, మందుగుల లక్ష్మయ్య, సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్‌రావు, గుండమల్ల కృష్ణయ్య, మందుగుల శ్రీనివాసు, దళిత, బిసి సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు శశంకర్, బద్దుల యాదగిరి, వలిగొండ శ్రీనివాస్, గుండమల్ల సతీష్ తదితరులున్నారు.



# పెండింగ్ ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా సిపిఐ నిరంతర ఉద్యమాలు : గోద శ్రీరాములు

<u>చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>



మునుగోడు నియోజవకర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ ఆద్వర్యంలో ఈ నెల 20 నుంచి చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. ఈ మేరకు పాదయాత్ర విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని శనివారం ఆయన సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, నాయకులు దుబ్బాక భాస్కర్, చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, టంగుటూరి రాములు, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, బీమనపల్లి గాలయ్య, మేకల రాములు, ఈద మల్లయ్య తదితరులున్నారు.

# చౌటుప్పల్ వాసి చింతల బాబుకు 'దళిత రత్న' అవార్డు ప్రధానం

<u>చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన చింతల బాబుకు దళిత రత్న అవార్డుకు ఎంపికాయ్యాడు. ఈ మేరకు బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర భ్ంగా రవీంద్రభారతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దళితులకు సేవలందించినందుకు గాను బైండ్ల కులానికి చెందిన చింతల బాబు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్సవాల చైర మ్రన్ మేడి పాపయ్య అవార్డుకు ఎంపిక చేసి ఆయన చేతుల మీదుగా అవార్డును అందించి ఘనంగా సత్కరించారు. కాగా చింతల బాబుకు దళిత రత్న అవార్డు రావడం పట్ల బైండ్ల కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బైండ్ల సంఘం నాయకులు తంగడిపల్లి శివకుమార్, ఏర్పుల యాదయ్య, తంగడపల్లి మహేష్, బి.యాదగిరిలున్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు చెల్లించాలి: రొండి శ్రీనివాస్

<u>మాడ్గులపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త</u>

మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేసినటువంటి గ్రామపంచాయితీ సిబ్బంది గత ఐదునెలలుగా వేతనాలు లేక అలమటిస్తున్నారని పంచాయితీ కార్యదర్శులను సర్పంచులను అడిగితే నిధులు లేవు ఎక్కడినుంచి తెచ్చి ఇవ్వాలని సమాధానం చెబుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. గ్రామ పంచాయితీలో నిధులు లేవని చెప్పి సిబ్బందితో మాత్రం రోజువారీగా పనిచేయించుకుంటున్నారని ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీలో కార్మికులు జానయ్య, నాగయ్య, ప్రవీణ్, వెంకటయ్య, యాదమ్మ, శంకర్ తదితరులు ఉన్నారు.

# ఎంపీపీకి పంచాయితీ కార్యదర్శులు వినతి

<u>పెన్‌పహాడ్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్‌సేషన్ చెయ్యాలని కోరుతూ శనివారం ఎంపీపీ నెమ్మాది బిక్షంకు మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఆయన చాంబర్‌లో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మండల అధ్యక్షులు డి. రమేష్, ఉపాధ్యక్షురాలు వై. దివ్యబారతి, మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేటి నుండి సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార పాదయాత్రలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై ఈ నెల 16 నుండి మే 14 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రచార పాదయాత్ర, బైక్ ర్యాలీలు, ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుకు కొమ్ముగాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని ఆరోపించారు. దేశ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మతోన్మాద రాజకీయాల ద్వారా అధికారాన్ని కాపాడుకోవడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ నెల 16వ తేదీ నుండి డిండి మండల కేంద్రం నుండి దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచార యాత్ర, 20 నుండి చౌటుప్పల్ నుండి మునుగోడు నియోజక వర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. సిపిఐ చేపట్టిన ప్రచార పాదయాత్రలో ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థి, యువకులు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మునుగోడు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆరబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, షణ్ముఖచారి, జడ్పీటీసీ నారబోయిన స్వరూపారాణి రవి, చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, సహకార సంఘం డైరెక్టర్లు జిట్టగోని యాదయ్య, మాదాపూర్ యాదయ్య, సీఈవో పాలకూరి సుఖేందర్, నన్నూరి అశోక్‌రెడ్డి, దుబ్బ పురుషోత్తం పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల నోటీస్

మునుగోడు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామపంచాయితీలకు సంబంధించిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శనివారం మండల అభివృద్ధి అధికారికి, ఎంపిపికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు చిత్రం రమేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా డిక్లేర్ చేయకపోవడంతో పంచాయితీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో సమ్మె నోటీస్ అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె. సరిత, కోశాధికారి వెంకటేష్, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి కోసం మహిళల పాట్లు

మునుగోడు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఇంటింటికి నల్లాల నీరు రాకపోవడంతో మండల కేంద్రంలో ఉన్నటువంటి ఏకైక మంచి నీటి ట్యాంకు వద్ద మహిళలు బారులు తీరారు. ఈ సందర్భంగా మహిళలు ఇంట్లోకి నల్లా నీరు అందించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం కావడంతో తాగడానికి మంచి నీరు అందక వ్యవసాయ బోర్లు, బావులను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు మహిళలు తమ గోడును వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకవర్గం స్పందించి ఇంటింటికి నల్లా నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ కోరారు. ఏప్రిల్ 17, 18 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా మండల పరిషత్ కార్యాలయాల ముందు జరపతలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా రోజు వారీ వేతనం రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి కూలీల సమస్యల సాధనకు జరపతలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జూనియర్ రీసెర్చ్ ఫెలోషిక్‌కు ఎంపికైన ఎన్‌జి కళాశాల విద్యార్థి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఎన్‌జి కళాశాల విద్యార్థి డి. రవి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ అన్నారు. ఎన్‌జి కళాశాలలో ఎంఎ తెలుగు పూర్తి చేసిన విద్యార్థి రవి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపిక అయినందున తెలుగు శాఖ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింతగా రాణిస్తూ మంచి ఉపాధిని పొందడమే కాకుండా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యాపకులు డాక్టర్ వివి సుబ్బారావు, డాక్టర్ ఎన్. దీపిక, లవేందర్‌రెడ్డి, దురాప్రసాద్, గోవర్ధనగిరి, లింగస్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు

నిడమనూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలో శనివారం సాయంత్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంకతి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముస్లింల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ముస్లింల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామేశ్వరి మట్టారెడ్డి, ఎంపిటిసి విశ్వనాధుల రాణి రమేష్, సర్పంచ్ ముంగి శివమారయ్య, సర్పింగ్ విజయ్‌కుమార్, మంజుల శ్రీను, శేషరాజు దాసు, కుంచం సతీష్, కొత్తపల్లి యాదగిరి, లక్ష్మీనారాయణ, మన్యం శంకర్, ఉమర్, యాకూబ్ ఆలీ, రహీం, సత్తార్, మోల్‌సాహెబ్, ఖలీల్, పండు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలిరావాలి

కోదాడ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఈ నెల 16న కోదాడ పట్టణంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికై ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వీస్ క్రమబద్ధీకరించాలని వినతి

నడిగూడెం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని మండలంలోని కార్యదర్శులు శనివారం ఎంపీవో లింగారెడ్డి వినతిపత్రం అందజేశారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయినందున రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని కోరారు. అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ సర్వీస్ క్రమబద్ధీకరించాలన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర బదిలీలు, స్పౌజ్ బదిలీలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి సతీష్‌కుమార్, మల్లారెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కూలీరేటు గిట్టుబాటు అయ్యేలా పనులు కల్పించాలి: ఎపిడి

వేములపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు గరిష్ట దినచర్య కూలీరేటు గిట్టుబాటు అయ్యేలా సిబ్బంది పనులు కల్పించాలని క్లస్టర్ ఎపిడి బాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దినసరి కూలీ రేటును రూ.257 నుంచి రూ.272కు ప్రభుత్వం పెంచిందన్నారు. పని ప్రదేశాలలో నిర్ణీత కొలతల ప్రకారం పనిచేసి గరిష్టవేతనం పొందాలని కూలీలకు సూచించారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడాన్ని గమనించి ఉదయం 7గం.లకే పనులకు హాజరయ్యేలా గ్రూప్ మేట్లు కూలీలను సన్నద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ అనిరెడ్డి నాగలక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సబిత, ఎఫ్ఎ తులసి, శ్రీను, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుగులలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మాడ్గులపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శెట్టిపాలెం పిఏసిఎస్ చైర్మన్ నక్క శేఖర్ అన్నారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాడ్గులపల్లి మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మిర్యాల మధుసూదన్, ఎంపిపి పోకల శ్రీవిద్య, నలహాదారు పోకల రాజు, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, గ్రామ పంచాయితీ సర్పంచ్ యర్ర కన్నయ్య, శెట్టిపాలెం ఎంపిటిసి పల్లా వీరయ్య, డైరెక్టర్ శేఖర్, సీఈఓ సైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి దేవనాయక్, మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజర్ కట్టా దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, కోల యల్లయ్యగౌడ్, కొదదల సైతులు, రైతులు కంచం నాగరాజు, కోదూరు శ్రీనివాస్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ యాజమాన్యం, సిబ్బందికి ఆహార పరిరక్షణ, నిబంధనలు, విధానాలపై శిక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

ఫుడ్ సేఫ్టీ ట్రెనింగ్ అండ్ సర్టిఫికేషన్ (ఎఫ్ఓఎస్‌టిఏసి) అనేది ఎఫ్ఎస్ఎస్ఏఐ చే గుర్తించబడిన ఒక అవగాహన కార్యక్రమం. దీని ద్వారా ఆహార పరిరక్షణ, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఆహార పరిరక్షణ, నిబంధనలు, విధానాలపై విజ్ఞానం, అవగాహనను పెంచడానికి ఆహార వ్యాపారంలో ఒక నిర్దేశించబడినటువంటి కొంతమందికి ఆహార పరిరక్షణ, శుచి, శుభ్రత కోసం శిక్షణలు నిర్వహిస్తారు. ఫుడ్‌సేఫ్టీ సూపర్వై జర్‌లకు శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని నల్లగొండ ఫుడ్ సేఫ్టీ అధికారిణి స్వాతి తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి




ఎఫ్ఓఎస్‌టిఏసి ట్రెనర్ చాగంటి ఆంజనేయులు నల్లగొండ పట్టణములోని మనోరమ హోటల్‌లో వివిధ ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్స్‌లోని మొత్తం 52 మంది హోటల్ సిబ్బందికి, హోటల్ యాజమాన్యానికి ఎఫ్ఓఎస్‌టిఏసి ట్రెనింగ్ శిక్షణ అందించినట్లు నల్లగొండ ఫుడ్ సేఫ్టీ అధికారిణి స్వాతి తెలిపారు. ఫాస్టాక్ శిక్షణ పూర్తి చేసిన వారికి బెస్ట్ ఫుడ్ సేఫ్టీ సూపర్వైజర్ సర్టిఫికేట్స్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హోటల్స్ మేనేజర్స్, సూపర్వైజర్స్, ప్రొప్రైటర్స్ మరియు కిచెన్ స్టాఫ్, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఎఫ్ఓఎస్‌టిఏసి ట్రెనర్‌చే శిక్షణ తీసుకొని ఆహార పరిరక్షణ ప్రమాణాల గురించి ఆహార తయారీలో, హోటల్ నిర్వహించే విధానంలో, నాణ్యత ప్రమాణాలను పెపొందించుకోవడంలో శిక్షణ పొందడం జరిగింది. అలాగే నార్కట్‌పల్లిలోని కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లోని కిచెన్ మరియు ఆహార ప్రమాణాల పాటించే విధానంపై తగు సూచనలు చేయడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ నకిరేకల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా నిమ్మల ఉమారాణి

### పట్టణ అధ్యక్షులుగా సింగిరెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి

నకిరేకల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:





భారతీయ జనతా పార్టీ నకిరేకల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా నిమ్మల ఉమారాణి మరియు సింగిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి పట్టణ అద్యక్షులుగా ఎన్నికయ్యారు. అనంతరం శ్రీనుగౌడ్ నియామక పత్రంలను అందజేశారు. బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ నియమ నిబంధనలను అనుసరిస్తూ సిద్ధాంతాలకు అనుగునంగా ముందుకు తీసుకపోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెకెయం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, పట్టణం ఓబిసి మోర్చా అధ్యక్షులు జాల వెంకన్న పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ట్యాబ్ ఆపరేటర్‌లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

నల్లగొండ జిల్లాలో గల 43 పిఏసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఎన్‌డిసియంఎస్, నల్లగొండ ద్వారా యాసంగి 2023 సంవత్సరమున మొత్తం 151 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలుకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా శనివారం నల్లగొండ డిసిసిబి లి. నల్లగొండ నందు రైతుల వివరాలు నమోదు చేసి వరిధాన్యం విలువ చెల్లింపు విషయంలో అన్ని సెంటర్లకు సబంధించి ట్యాబ్ ఆపరేటర్లకు ఓయంపిఎస్‌లో రైతు వారి వివరాలు ఏవిధంగా నమోదు చేయాలనే విషయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ తగు సూచనలు చేయడం జరిగింది. అలాగే ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ సూచన మేరకు 3రోజులలో రైతుకు వారికి సంబంధించిన వరిధాన్యపు విలువ చెల్లించనున్నట్లు తగు చర్యలు తీసుకోమని సూచించడం జరిగింది. తదనంతరం ఓపియంఎస్ గురించి ట్యాబ్ ఆపరేటర్లకు డియం ఆఫీసు సిబ్బంది మొబిన్ ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి వై.రాజశేఖర్‌రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డియం నాగేశ్వర్‌రావు, డిఆర్‌డిఓ జి.శ్రీనివాస్ మరియు ఎన్‌డిసిసిబి సీఈఓ మదన్ మోహన్‌లు పాల్గొనడం జరిగింది.

## లయిన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నేరేడుచర్ల ఏప్రిల్ 15 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణంలోని ఫోస్టాఫీస్ రోడ్డులోని మసీద్‌లో ముస్లిం సోదరులకు లయిన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. లయిన్ మిత్రులయిన యూసిఫ్ నేతృత్వంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు లయిన్స్‌క్లబ్ సభ్యులు తెలిపారు. క్యాక్రమంలో మసీద్ పెద్దలు భారీసాబ్, ఖాదర్, లయి న స్క్లబ్ అధ్యక్షులు ఎడవెల్లి సత్య నారాయణరెడ్డి, పూర్వ అధ్యక్షులు డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, బట్టు మధు, కార్యదర్శి చర్ల ప్రభాకర్ కోశాధికారి జిలకర, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ, రామకృష్ణ, సభ్యులు సురకారపు వెంకన్న, విశ్వనాథం, రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఐకేపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి: బీమగాని గణేష్

తిప్పర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

ఐకేపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీసం వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కమిటీ సమావేశం తిప్పర్తి మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరై గణేష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపి వివోఏ ల సమస్యలను పరిష్కరించాలని ఏప్రిల్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవాదిక సమ్మె చేస్తున్నామని తెలియజేయటం జరిగింది. వెంటనే విఓఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వివోఏలను సీసీలుగా



ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం ఏపియం ఆఫీస్‌లో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు మల్ల మంగమ్మ,విఓఏ మండల అద్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత సైదులు, సామ్రాజ్యం పరుషరాం,జానకమ్మ, వాణి పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాశివారిగూడెంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

తిప్పర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:




రంజాన్ నేపథ్యంలో మండలంలోని కాశివారిగూడెంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేసి ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మసీదులో అదనపు గదుల కొరకు తన వంతు, గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలు రూ. 10లక్షలు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మసీదులో తన సొంత ఖర్చులతో సౌండ్ సిస్టంకు ఏర్పాట్లు చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, టిఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పజ్జూరు సర్పంచ్ ఎస్కే మోహిజు, జాకెటి మోష, నల్పరాజ్ శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు కాశివారిగూడెం సర్పంచ్ హుస్సేన్ బి రంజాన్, మాజీ కో ఆప్షన్ రహీం, ఎస్కే. పాష, తదితరులు పాల్గొన్నారు.

## వనితాక్లబ్ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణి

### - చలివేంద్రం ఏర్పాటు

గరిడేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

నిరుపేదలకు చేయూతనందించే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని గరిడేపల్లి మండల వనితక్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో వాసవి వనిత ఇంటర్‌నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి వివాహదినోత్సవం సందర్భంగా శనివారం పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు సేవాభావంతో పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు సహాయసహకారాలు అందేంచేందుకు సహృదయంతో ముందుక రావాలని కోరారు.




అంకితభావంతో పనిచేసే స్వచ్ఛందసంస్థలకు దాతలు ముందుకొచ్చి సహకరిస్తే మరింత ఉత్సహాంతో సేవలు అందించేందుకు అవకాశం ఉంటుం దన్నారు. గరిడేపల్లి మండలంలో మున్నుందు మరిన్ని సేవా కార్యక్రమాలను వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నామని అందరి సహకారంతో నిరుపేద కుటుంబాలకు వీలయినంత సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అంతకుముందు స్వర్గీయ శ్రీరంగం అప్పారావు జ్ఞాపకార్థం మజ్జిగ పంపి ణి చేశారు. దీంతో పాటు వేసవికాలం దృష్టిలో పెట్టుకుని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవి,వనితక్లబ్ సభ్యులు కందిబండ రమాదే వి, శ్రీరంగం శ్రీదేవి, పోలిశెట్టి చినప్రసాద్, రాకేష్, శ్రీరంగం ప్రసాద్, రత్నాకర్, కందిబండ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో గర్భిణీలకు ఆరోగ్యం

గరిడేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి,బిడ్డ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సిఎచ్ నాగరాణి అన్నారు. శనివారం మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో సర్పంచు లగిశెట్టి నాగజ్యోతి అధ్యక్షతన గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపం రాకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోషక విలువలున్న ఆహారం తీసుకుంటే పుట్టబోయే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రక్తహీనతతో ఇబ్బందిపడకుండ ఐరన్ టాబ్లెట్స్ క్రమం



తప్పకుండ తీసుకోవాలని సూచించారు. దీంతో పాటు రోజువారి ఆహారంలో తీసుకోవాల్సిన పోషకాలపై ఆమె వివరించారు. కార్యక్రమంలో పోషన్ అభియాన్ హుజుర్‌నగర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్‌వాడీ, టీచర్ గురవమ్మ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ముగింపు దశలో ఉన్నాయని, ప్రస్తుతం గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనుల్లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పనులు చేపట్టి గరిష్ట వేతనం పొందాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం కుర్యతండా, వెంకటాద్రిపాలెం తదితర గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి జాబ్‌కార్డు ప్రతి ఒక్కరూ పనులకు వచ్చేలా సహకరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. గ్రామాల్లో గుర్తించిన పనులను నిర్దేశించిన అంచనాల మేరకు కొలతల ప్రకారంగా చేపట్టి వాటిని పూర్తి చేస్తే వనరుల కల్పనకు దోహదపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన ఉపాధి పనుల్లో ఆన్‌లైన్ మస్టర్ వినియోగిస్తున్నందున కూలీలందరు ఫోటోక్యాప్చర్‌లో పాల్గొనాలన్నారు. అయకట్టు ప్రాంతమైనందున మండలంలోని కూలీల సంఖ్యను పెంచేందుకు ఉపాధి హామీ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సమావేశాలు ఏర్పాటు చేసి పనులకు వచ్చేలా చూడాలన్నారు. అమె వెంట సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సోమిరెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి - మోదీరాందేవ్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ, బిసి, అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్లు ఉన్న నేపథ్యంలో రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని సిపి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ స్థానిక ఎస్సై సైదాబాబును కోరారు. ఇటీవలి నార్కట్‌పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సైదాబుబును శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బోడ యాదయ్య, ఖమ్మంపాటి మచ్చగిరి, వీరేశ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## మానత్వం చాటుకున్న సిఐ రాఘవేందర్

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



శాంతిభద్రతల పర్యవేక్షణతో పాటు సామాజిక సేవలో కూడా తాము ముందుంటామని మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ అన్నారు. శనివారం స్థానిక జ్యోతిహాస్పిటల్‌లో కాలు శస్త్ర చికిత్సకు అవసరమైన రక్తం లేక 75 ఏళ్ల వృద్ధురాలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్‌లు సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో స్పందించిన అయన వృద్ధురాలు రాములమ్మకు అవసరమైన బి-పాజిటివ్ రక్తాన్ని సిఐ రాఘవేందర్ ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అరోగ్యవంతమైన యువకులు ముందుకు వచ్చి అపదలో ఉన్న వారికి రక్తదానం చేయాలన్నారు.

## ఐకెపి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి -డిఎస్ఓ వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఐకెపి నుంచి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తక్షణమే దిగుమతి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్‌సప్లై డిఎం నాగేశ్వర్‌రావులు ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎంఆర్ కింద ఉన్న రైస్‌మిల్లుల్లో ఐకెపి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలన్నారు. 60 రైస్‌మిల్లులు వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకొని ట్యాగింగ్ ఇవ్వాలన్నారు. ధాన్యం దిగుమతి చేసుకున్న వెంటనే రశీదు ఇవ్వాలన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో సిఎంఆర్ కింద నూతనంగా గుర్తించిన 14 రైస్‌మిల్లులను పరిశీలించారు. ఈ మిల్లుల్లో ఐకెపి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీయల్ ఎడి గణేష్, పొల్యూషన్ అధికారి పురుషోత్తంరెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, మిల్లర్స్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), సివిల్‌సప్లయ్ డిటి రామకృష్ణారెడ్డి, ఆర్ఐ సురేందర్‌సింగ్, పాల్గొన్నారు.

## ఉత్సవానికి ప్రోటోకాల్ పాటించకపోవడం పెద్ద లోటు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రోటోకాల్ పాటించకపోవడం పెద్ద లోటుగా కనిపించిందని, రాష్ట్ర ప్రథమ పౌరురాలైన గవర్నర్ ను ఆహ్వానించకపోవడం సరికాదని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య శనివారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు.

## భాజపా తోనే దేశ అభివృద్ధి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీలోనే భారత దేశ అభివృద్ధి సాధ్యమని శక్తి కేంద్ర ఇంచార్జ్ డా॥పాలువాయి భాస్కర్‌రావు అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలం దాసరిగూడెం గ్రామంలో బూత్ అధ్యక్షుడు ఉప్పల యాదగిరి నేతృత్వంలో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉప్పల విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి రెడ్డి, సంద్యాల సంజవరెడ్డి, యాదగిరి రెడ్డి, సైదిరెడ్డి, గున్న సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పభుత్వ ఉత్వర్తుల మేరకే దరఖాస్తుల స్వీకరిస్తాం

త్రిపురారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

విధివంచిత/నిరాశ్రయులైన అనాథ పిల్లలకు అర్థిక సహాయం అందించే మిషన్ వాత్సల్య పథకంలో ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు అందిన అనంతరమే దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా సంక్షేమశాఖ, మహిళ శిశు, వికలాంగుల, వయోవృద్ధులశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 10న ప్రచురితమైన విధివంచిత పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్న కథనంపై స్పందించిన అధికారులు ప్రస్తుత ఆదేశాల మేరకు కోవిడ్‌లో తల్లిదండ్రులు కోల్పోయిన 18 ఏళ్ల లోపు పిల్లల నుండి మాత్రమే దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. వారు సంబంధిత సిడిపిఓలకు దరఖాస్తులు చేసుకోవాలని, ఇతర కేటగిరిలకు చెందిన అనాథ పిల్లల నుండి ఎలాంటి దరఖాస్తులు తీసుకోవడం లేదని ప్రభుత్వ తదుపరి ఆదేశాల మేరకు అయా కేటగిరి వారి నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

## లిటిల్‌ఫ్లవర్ విద్యార్థికి జాతీయస్థాయి ర్యాంక్

త్రిపురారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెంది ఇండ్ల శివ ఇటీవల ప్రకటించిన గేట్ 2023 పరీక్షలో జాతీయస్థాయిలో 377వ ర్యాంక్ సాధించినట్లు లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ కందిమళ్ల దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ర్యాంకర్ శివను శనివారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్, మహేష్, సైదయ్య, క్రాంతి, సరిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు పట్ల అప్రమత్తత అవసరం

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరమని మిర్యాలగూడ ఫైర్ అఫీసర్ రాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రమాదకర అయిల్స్, గ్యాస్, పౌడర్లను ప్రజారవాణాలో తరలించరాదన్నారు. వాహనాల్లో మంటలు గుర్తిస్తే తక్షణమే అపి ప్రయాణికులను కిందకు దింపాలని కోరారు. అనంతరం మంటలు అర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్టీసి డిఎం పాల్, సిబ్బంది బీకు, అయ్యన్న, సతీష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ అధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

కి.శే.లు పోటు సుధీర్ స్మారకార్థం మిర్యాలగూడ ఎమ్మెల్యే తనయుడు నిర్వహిస్తున్న ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ అధ్వర్యంలో శనివారం పట్టణంలోని రైతుబజార్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే సోదరుడు నల్లమోతు సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సూచన మేరకు వేసవి ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేలా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జావిద్, ఇలియాస్‌తో పాటు ఎర్రమళ్ల దినేష్, లక్ష్మీనారాయణ, ఐల వెంకన్న, వజ్రం, కోటేశ్వర్‌రావు, చీదెళ్ల శ్రీనివాస్(అయిల్), శ్రీనివాస్‌యాదవ్, రెహమాన్‌ఖాన్, పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందజేసిన కార్యదర్శులు

నాగారం 15 (ప్రభాతవార్త)



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ ఏప్రిల్ 13తో ముగిసిన మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తిస్తూ ప్రభుత్వం నుండి ఎలాంటి రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు రానందున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె చేయడానికి నిర్ణయించుకొని శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిఓ దారా శ్రీనివాస్‌కు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సమ్మె నోటీసును అందజేశారు. నోటీసు అందజేసిన వారిలో అరుణ్, వీరేందర్, భవాని, శ్రీను, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్ తదితరులు ఉన్నారు.

# బిజెపిలో చేరికలు

నాగారం 15 (ప్రభాతవార్త)



నాగారం మండల కేంద్రంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య సమక్షంలో మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 30 మంది బిజెపి పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ అని అన్నారు. చేరిన వారిలో కదారి సుజాత, జమున, ఈశ్వరమ్మ, కమలమ్మ, మల్లమ్మ, సోమక్క, రాములమ్మ, పుల్లమ్మ, బిక్షమమ్మ, అంజమ్మ, నర్సమ్మ, రుక్కమ్మ, సత్తమ్మ, పద్మ, సత్తయ్య, చలమంద, నర్సయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, బిజెవైఎం మండల అధ్యక్షుడు గిరిప్రసాద్, నాయకులు రమేష్, సోమేష్, హనుమంతు, యాదగిరి, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురారం, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి త్వరగా కోలుకోవాలంటూ శనివారం మండలంలోని మాటూర్ గ్రామసమీపంలో గల భద్రకాళి, మారమ్మతల్లి అలయాల్లో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతిల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరి, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, పార్టీ అనుబంధ సంఘాల మండల బాధ్యులు వెంకట్‌రామ్‌నాయక్, అలంపల్లి జానయ్య, పద్మ, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకల పంపిణీ

గుండాల (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కానుకగా ముస్లిం సోదరులకు అందించిన దుస్తులను ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్‌తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, అంబాల ఎంపీటీసీ పొన్నగాని మహేష్, వంగాల సర్పంచ్ పాల అబ్బులు, తుర్కలశాపూరం సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, ఆర్ఐ వెంకటేశ్వర్లు, నాయకులు, కోలుకొండ రాములు, ఎండి.ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధువు బాబాసాహెబ్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, దళిత బాంధవుడు డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నార్కట్‌పల్లి మండలం పోతినేనిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదిమల్ల లింగస్వామి, అంబేద్కర్ ఆశయ సాధన వేదిక వ్యవస్థాపకులు భీంపాక సైదులు, భీంపాక శంకర్, భీంపాక సాయి కుమార్, భీంపాక శ్రీధర్, ఆదిమల్ల గణేష్, భీంపాక మహేష్, మాధవి, యమునశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి బలవన్మరణం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ అప్పులను తీర్చలేక వ్యక్తి బలవన్మరణం చెందిన సంఘటన శనివారం మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన, వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బీరబోయిన నరేందర్ (32) తండ్రి నర్సయ్య, అనారోగ్యం మరియు అప్పుల బాధ తాళలేక శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద వేప చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. భార్య హరిలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.

# నేడే మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

శాలిగౌరారం 15 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాల మోడల్ స్కూల్లో 2023-2024 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రవేశ పరీక్ష నేడు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి శనివారం తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లు పొందవచ్చునని తెలిపారు. పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయానికి రావాలని కోరారు.

# ఇసుక పట్టే యంత్రంలో పడి వ్యక్తి మృతి

నాగారం 15 (ప్రభాతవార్త)



ఇసుక పట్టే యంత్రంలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగారం మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి శివకుమార్(30) ఇంటి ప్లాస్టింగ్ పని కోసం ఇసుక పట్టే యంత్రంతో ఇసుక పడుతుండగా ప్రమాదవశాత్తు తల జాలికి ఇసుప కడ్డీకి మధ్య ఇరుక్కుపోవడంతో గొంతు బిగిసుకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కుటుంబంలో ఉన్న ఒక కొడుకును కోల్పోవడంతో తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది.

# ప్రభుత్వ స్థల కబ్జాను అడ్డుకున్న పంచాయతీ సిబ్బంది

నాగారం 15 (ప్రభాతవార్త)



నాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేయడం కోసం పెన్సింగ్ కడీలను నాటించగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని కడీలను కూల్చి వేశారు. పంచాయతీ రికార్డు ప్రకారం గత 40 సంవత్సరాల నుండి ఆ స్థలంలో గ్రామానికి మంచినీరు అందించడం కోసం వాటర్ ట్యాంకు నిర్మాణం చేశారు. శిథిలావస్థకు చేరడంతో ఇటీవలే ట్యాంకును కూల్చివేశారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల చేతిలో పడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# వేసవి ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి 15 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ ఉన్నత పాఠశాలలో ఎన్‌విడి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వేసవి ఉచిత క్రీడాకారుల ఎంపిక శిబిరాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, ఎస్ఐ శివకుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని క్రీడాకారులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారు రేపటి దేశానికి ప్రతిష్ట తీసుకొస్తారని చెప్పారు. క్రీడలు శారీరక ధృఢత్వానికి, మానసికోల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. కోచ్ నవీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌విడి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఇస్లావత్ నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ వెంకట్, ఉపాధ్యాయులు రూబీనా, వాసుదేవమూర్తి, సైదులు, రహీం, వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

తిరుమలగిరి 15 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని తొండ ఎస్‌సి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాహార్తి తీర్చడానికి మండలంలోని బాలాజీ స్టోన్ క్రషర్ వారు ఎలక్ట్రానిక్ వాటర్ ఫ్రిడ్జ్‌ను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గొలుసుల పెద్దులు, వెంకన్న, ఎంఈఓ శాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మెన్ గోల్కొండ స్పందన సైదులు, ఉపాధ్యాయులు మురళి, అనితకుమారి, జానీబేగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

తిరుమలగిరి 15 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపిడిఓ ఉమేష్‌చారి శనివారం పరిశీలించారు. కొత్తగా పనుల వివరాలను ఎన్ఎంఎంఎస్ ప్రత్యేక యాప్ ద్వారా కూలీల హాజరు వేసే విధానాన్ని పరిశీలించారు. ఫిష్ పాండ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధిహామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# కృతజ్ఞత సభకు తరలిన ఉద్యోగులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



హైద్రాబాదు గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సెర్ప్ ఉద్యోగుల కృతజ్ఞత సభకు తరలిన ఉద్యోగుల వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత, వారి ఉన్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇచ్చిన హామీల మేరకు అర్హులకు పేస్కేలును అమలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, ప్రభాకర్, నరహరి, వినోద, యాదమ్మ, మట్టయ్య, బాలు, మున్ని, రమాదేవి, సత్తిరెడ్డి, జ్యోతి, ఎపిఎమ్ శ్రీనివాస్, నల్లగొండ, నకిరేకల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీసు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

గ్రామాల్లో కింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల ఔట్సోర్సింగ్ కాల పరిమితిని పెంచి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ పిలుపు మేరకు మండల పరిషత్ కార్యాలయానికి సమ్మె నోటీసులు శనివారం ఎంపీడీ ప్రేమలతకు అందజేశారు. పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ గౌరవ వేతనంతో కూడిన కొనసాగింపు ధీమా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ కార్యక్రమాలు అమలుపరుస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంతో క్రియాశీలకంగా పనిచేశారని రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు పొందారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల గడువు పూర్తి అయినప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ సంబంధించిన ఉత్తర్వులు వెలబడకపోవడంతో టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 13 నుండి 15



రోజులపాటు నిరవధిక సమ్మెకు వెళ్లాలని నిర్ణయించడం జరిగిందని పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే కారుణ్య నియామకాలు కుటుంబ సభ్యులకు అమలు చేయాలని, సీనియర్ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని, బదిలీల అవకాశాలు కల్పించాలని డిమాండ్లను వినిపించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, వెంకటేష్, ఇస్మాయేల్, సిరిభాను, అనిల్, సాయి, ఉమ పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

వలిగొండ ప్రభాతవార్త:




ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్, బత్తిని సహదేవ్, లింగయ్య, కొండూరు సాయి, కంకల కృష్ణయ్య, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి డివైడర్‌కు ఢీ కొని యువకుడు మృతి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పెద్ద రావులపల్లి బ్రిడ్జి వద్ద బైక్ అదుపు తప్పి డివైడర్‌కు ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం చోటు చేసుకోంది. కుటుంబ సభ్యులు స్థానిక ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్ద రావులపల్లి గ్రామానికి చెందిన తప్పటి ఉమేష్(24) శనివారం మధ్యాహ్నం బట్టుగూడెం నుండి పెద్దరావులపల్లికి పల్సర్ బైక్ మీద వస్తుండగా పెద్ద రావులపల్లి బ్రిడ్జి వద్ద బైక్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని పక్కనున్న మిషన్ భగీరథ పైప్ లైన్‌పై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యి రక్తస్రావంలో ఉన్న క్షతగాత్రున్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్‌లక్ష పరమేష్‌ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. కాగా మృతుడు ఉమేష్ తల్లి తండ్రలకు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఒక్కగానొక్క కొడుకు చేతికందిన కొడుకు కళ్ళ ముందే శంగా మారటంతో తల్లితండ్రులు, సోదరీమణుల గుండెలవిసేలా రోధించారు. అతనికి ముగ్గురు అక్కా చెల్లెళ్లు. మృతుని తల్లిందడ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సైదిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలు శిక్షే

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనం నడుపుతూ యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 49 మంది వ్యక్తులకు శనివారం ఆలేరు జెఎఫ్‌సీఎమ్ కోర్టు జరిమానాలు, జైలు శిక్షలు విధించడం జరిగింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. 26 మందికి కేవలం రూ.2వేలు జరిమానా విధించారు. 17 మందికి రూ.2వేల జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష విధించారు. ఆరుగురికి రూ.2వేలు జరిమానాతో పాటు రెండు రోజులు జైలు శిక్ష విధించారు. జరిమానా మొత్తం రూ.98వేలు అయ్యింది. వీటిలో టూ విలర్స్ వాహానాలు 27, త్రీ విలర్స్ వాహానాలు 2, ఫోర్ విలర్స్ వాహానాలు 20 ఉన్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారికి వారి అనుచరులను ఉద్దేశించి యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.శివశంకర్ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఫైర్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:




యాదగిరిగుట్ట పట్టణంలో అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని లక్ష్మీటాకీస్ సినిమా థియేటర్‌లో యాదగిరిగుట్ట ఫైర్ ఎస్ఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మంటలు అకస్మాత్తుగా చెలరేగితే ఎలా అదుపు చేయాలో ప్రజలకు వివరించారు.


# శ్రీలక్ష్మీనరసింహాస్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహా స్వామివారిని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానంలో ప్రవేశించిన ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# రాజాపేటలో సమ్మె నోటీసు అందజేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు




రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం సమ్మె నోటీసును అందజేశారు. గురువారం ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ముందు వారు నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ప్రొబేషన్ గడువు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి మరో ఏడాది కూడా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, ఆ సమయం కూడా నాలుగు రోజుల క్రితం ముగిసిందని తెలిపారు. తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ పిలుపుమేరకు సమ్మె నోటీసును అందజేస్తున్నట్లు రాజాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి తెలిపారు. గ్రామాలలో ప్రజల సమస్యల పరిష్కారం అభివృద్ధి పనులపై దృష్టితో పాటు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసినట్లు రాష్ట్ర జాతీయ అవార్డులు కూడా వచ్చినట్లు వారు వివరించారు. సూపరిండెంట్ సరిత దేవికి వినతిపత్రం అందజేశారు

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేటలో క్యాన్ల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో బలహీన వర్గాల(కొత్త) కాలనీ, బంటు గూడెం, పురగిరి క్షత్రియ(పేరుక) వాడలలో శనివారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. గత పది సంవత్సరాల నుండి ఆయన ఫౌండేషన్ ద్వారా పేదలకు, నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు అన్ని కులాలకు అన్ని మతాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, టౌన్ ఇంచార్జ్ ఐరేని నవీన్‌కుమార్, బిక్షపతి, భాను, నర్సింలు, గొల్లెన స్వామి, కాలనీ వాసులు, కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు రాజాపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేత

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రాజాపేటలో ఆదివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులకు వివరాలు తెలుపుతూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని, విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించేందుకు విద్యుత్తును నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తురాలి మనీ పర్సు పోగొట్టుకోవడం జరిగింది. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ఆ పర్సు దొరకడంతో ఆ భక్తురాలను పిలిచి పర్సు అప్పగించారు. అందులో 2 తులాలు బంగారం, రూ.11,200 నగదు ఉన్నట్టుగా ఎస్‌పీఎఫ్ జమిందర్ రామకృష్ణ తెలిపారు. వారితోపాటు కానిస్టేబుల్స్ యుగేందర్, మహేందర్, డి.శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి నివాసంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుండాల మండల సుద్దాల గ్రామం నుండి బీసీ సంఘం మండల అధ్యక్షుడు గూడ మధుసూదన్‌గౌడ్ నాయకత్వంలో సుమారు 300ల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యకార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరిని పార్టీ కండువా కప్పి సాదరంగా గొంగిడి మహేందర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కార్యకర్తలే మా బలం మా బలగం అన్నారు. ఇప్పటి వరకు గుండాల మండలంలో సుమారు 20 గ్రామాల నుండి అత్యధికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. సుద్దాల నుండి పల్లెపహాడ్ వెళ్ళే రూట్‌లో ఎన్నో సంవత్సరాలుగా ఆ ప్రజలు కోరుకుంటున్నా బ్రిడ్జి ఇంతవరకు గత పాలకులు ఎవరూ చేయలేకపోవడం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి ఈ బ్రిడ్జికు రూ.11.15 కోట్లతో ఆ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడం పట్ల ఆకర్షితులైన సుద్దాల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నిర్మల, కొలనుపాక స్వప్న, మళ్ళీపెళ్ళి శ్రీధర్‌రెడ్డి, విజయ, ఎం.డీ.ఖలీల్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దళిత యువరత్న అవార్డు గ్రహీతకు సన్మానం



మోత్కూరు, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ రాష్ట్ర స్థాయి ఉత్సవాల కమిటీలో ఉత్తమ సంఘ సేవకర్తగా దళిత యువరత్న అవార్డు అందుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్‌ను శనివారం స్థానిక వై.జే.ఫంక్షన్‌హాల్‌లో శాలువాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గాంధీనగర్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ .. దళిత యువ రత్న అవార్డు రావడం తనపై మరింత బాధ్యత పెంచిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు పెద్ద పీట వేస్తున్నారని, రానున్న రోజుల్లో తన వంతుగా సేవలందిస్తానని తెలియజేశారు. తన సేవలను గుర్తించి అవార్డును అందించిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, మున్సిపాలిటీ అధికార ప్రతినిధి మెంట నగేష్, గాంధీనగర్ కాలనీ వాసులు కూరెళ్ళ యాకస్వామి, కూరెళ్ళ రవి, మెంట రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నకిరేకంటి శ్రీను, సీనియర్ నాయకులు చిప్పలపల్లి నరేందర్, బోడ బాబురావు, మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యక్షులు కూరెళ్ళ ఇంద్రశేఖర్, మున్సిపాలిటీ యూత్ ప్రధాన కారయదర్శి కూరెళ్ల రమేష్, 12వ వార్డు అధ్యక్షులు కూరెళ్ళ సైదులు, 12 వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము సైదులు, కూరెళ్ల రాజశేఖర్, దాసరి నవీన్, కూరెళ్ళ నరేష్, కూరెళ్ళ మహేష్, కూరెళ్ల ప్రభు, మెంట రాజు, కూరెళ్ల శ్రీశైలం, మెంట శ్రీశైలం, కూరెళ్ళ కిషోర్, కూరెళ్ళ నగేష్, మెంట పరుశురాం, మెంట రాజు, ప్రవీణ్, వెంకటేష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి

## -ఆర్టీసీ డిపోకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి వినతి



మోత్కూరు, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంత ప్రయాణికులకు, విద్యార్థులకు రవాణా మార్గం కల్పించాలని శనివారం మోత్కూరుకు వచ్చిన యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్‌కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. గతంలో యాదగిరిగుట్ట డిపో బస్సు హైద్రాబాద్ నుండి బయలుదేరి మోత్కూరు వచ్చి వయా తుర్కలషాపురం మీదుగా దేవరుప్పుల వరకు ఉదయం, సాయంత్రం సమయంలో వచ్చేవని, ప్రస్తుతం ఆ బస్సు లేకపోవడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపడిశాల గ్రామానికి వెళ్ళాలంటే ప్రైవేటు వాహనాలకు రూ.40 చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీ లేనప్పుడు పల్లెలకు రవాణా సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం టెక్నాలజీ ఉండి ఆర్టీసీ లాభాల బాటలో ఉండి పల్లెలకు రవాణా సౌకర్యం కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు ఆయా రూట్‌లలో బస్సులు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆయా రూట్‌లలో బస్సులు కల్పించినట్లయితే తుర్కలషాపురం, పెద్దపడిశాల, వస్తాకొండూరు, బండకొత్తపల్లి జామచెట్ల బావి, కొండాపురం గ్రామాల ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ రూట్‌ను పరిశీలించి బస్సులు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:




భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇటీవల కాలంలో మరణించిన ఆత్మకూర్ మండల బీజేవైఎం అధ్యక్షులు పొన్నగాని రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థంగా ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి ఈ వేసవి కాలంలో ఆత్మకూరు మండలంలో వివిధ గ్రామాల ప్రజల కోసం ఆత్మకూరు మెయిన్ రోడ్డులో చలివేంద్రం ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదనంతరం రవీందర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మొత్తాన్ని పోస్ట్ ఆఫీస్‌లో రవీందర్ గౌడ్ చిన్న కూతరు పేరున పోస్ట్ ఆఫీస్‌లో రూ.1,37,700 చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు(ఎం) మండల నాయకులు, వివిధ మోర్చాల మండల అధ్యక్షులు, గ్రామాల నుండి వచ్చిన బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, బీజేవైఎం మండల గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు ఇరువైపుల ఉన్న స్థలాలు దేవాలయాలకే చెందాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మిదేవికాల్వ గ్రామంలో శివాలయం, ఎల్లమ్మ గుడి, దుర్గమ్మ గుడి, పాపమ్మ గుడి ఒకే ప్రాంతంలో ఉన్నాయని, గుడులకు ఇరువైపుల ఉన్న స్థలాలు దేవాలయాలకే చెందాలని శనివారం సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ రైతులతో కలసి తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పూర్వం నుండి శిథిలమైన శివాలయం, గ్రామదేవతలు ఎల్లమ్మ, పాపమ్మ, దుర్గమ్మ దేవతలు గుడులు ఉన్నాయి. ఈ సంవత్సరం గౌడ కులస్తుల స్థలంలో కంఠమహేశ్వర స్వామి ఆలయం నిర్మించి పండుగ కూడా ఖరారు. చేశారు. గుడి దగ్గర వరి ధాన్యాన్ని ఆరబోయవద్దని పండుగ పనులు చేసుకుంటామని దండోరా వేయించారు. కాని కొందరు కావాలని వద్దు పోస్తున్నారు. గొడవకు దారి తీయకుండా పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న స్థలం కొందరు కొంత ఆక్రమించారు. ఇంకా ఇతరులు ఆక్రమించాలని చూస్తున్నారు. ప్రభుత్వ అధికారులు సర్వే చేసి మొత్తం స్థలం దేవాలయాలకే చెందేటట్లు చూడాలని రైతులు పేర్కొన్నారు. కంఠమహేశ్వరస్వామి గుడికి గౌడ కులస్తులు దాతలుగా గుడి నిర్మాణానికి ఇచ్చారు. అవి కూడా ఆక్రమించాలని చూస్తున్నారని పలువురు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, గుడికి స్థలం విరాళం ఇచ్చిన రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 132వ అంబేద్కర్ జయంతి వేడుకలు.!



అడ్డగూడూరు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రపంచం గౌరవించేలా, నేటి సమాజానికి చాటి చెప్పిన ఘనత తెలంగాణ రాష్ట్ర తెరాస ప్రభుత్వానికే దక్కిందని అంబేద్కర్ అందించిన రాజ్యాంగ బద్ధంగానే ఆర్టికల్ 3 ప్రకారమే రాష్ట్రం ఏర్పడిందని ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసి, ప్రపంచ జ్ఞాని అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్రం రాజధానిలో ఏర్పాటు చేయడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని, అంబేద్కర్ లేకుంటే రాజకీయ వ్యవస్థ పరిణామాలు వేరేలా, అగ్రకులాలకు అనుకూలంగా ఉండేవని, రాజ్య పరిపాలనలో దళిత బహుజనులకు అవకాశం ఉండేది కాదని వక్తలు వివరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ నివాళులు అర్పిస్తూ ప్రస్తావించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కోలాట, డప్పు చప్పులతో భారీ ర్యాలీలు నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత, భారతర్నత బాబా సాహెబ్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. వాస్తవానికి మనువాద, బ్రహ్మనిజం, సాంస్కృతి సాంప్రదాయాలకు వ్యతిరకంగా పోరాడిన ఉద్యమకారుడు అంబేద్కర్ అని, ఆయన లేకుంటే అంటరాని తనం, అస్పృశ్యత, వెనుకబాటు తరం ఇప్పటికి కొనసాగేదని, భవిష్యత్ కాలజ్ఞాని అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలే నేటితరం అను భవిస్తూఆ యా రంగాల్లోరాణిస్తు న్నారని అన్నారు. చౌళ్ళరామారం గ్రామంలో సామాజిక ఉద్య మకారుడు కమ్మంపాటి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాత గ్రామంలో నుండి మెయిన్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ జన్మదినాన్ని అమెరికా వంటి అగ్రరాజ్యమే జ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందని, చీకటి వాడల్లో సూర్యుడై ఉదయించాడని, ఆయన దేశానికి ఆయా రంగాల్లో అందించిన సేవలను కొనియాడారు. నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారకుడు అంబేద్కర్ అందించిన రాజ్యాంగమేనని అమరవీరులు స్ఫూర్తి కల సహకారమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రపంచం గర్వించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల రాజకీయాలకతీతంగా ప్రశంసలు కురిపించారు. ఆచరణ కూడా ఆయన ఆశయాల పట్ల చిత్తశుద్ధితో అమలు చేయాలని గుర్తు చేశారు. జయహో అంబేద్కర్, జై భీమ్ అనే నినాదాలు దద్దరిల్లాయి. అదే కాకుండా మండల వ్యాప్తంగా కోటమర్తి, చిర్రగూడూరు, లక్ష్మిదేవికాల్వ, డి రేపాక, గట్టుసింగారం, ధర్మారం గ్రామాల్లో 132వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘణంగా నిర్వహించారు.

## కుక్కల దాడిలో మూడు మేకలు మృతి

శాలిగౌరారం 15 ప్రభాతవార్త



కుక్కల దాడిలో నాలుగు మేకలకు గాయాలు కాగా మూడు మేకలు మృతి చెందిన సంఘటన శనివారం శాలిగౌరారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని చిత్తలూరు గ్రామంలోని చెరుకు రాములుకు చెందిన నాలుగు మేకలకు గాయాలు కాగా మూడు మేకలు వీధి కుక్కల దాడిలో మృతి చెందినట్లు బాధితురాలు వాపోయారు. కష్టపడి పెంచుకున్న జీవాలకు ఇలా జరగడంతో ఆ ఇల్లాలు వాటిని మా పిల్లల్లాగా పెంచుకున్నామని కన్నీరు మున్నీరయ్యారు. దీంతో దాదాపు 40 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని బాదితురాలు ఆవేదన చెందింది. ప్రభుత్వం స్పందించి ఆర్థికసాయం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## 17న రాజాపేటలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట ప్రభాతవార్త:

ఈనెల 17వ తేదీన రాజాపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కన్వీనర్ ఆర్కాల గాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగర్తి రాజిరెడ్డిలు తెలిపారు. శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని సన్నాహక కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరవుతున్నట్లు కార్యక్రమంలో మండల స్థాయి ప్రతినిధులు, నాయకులు, రాజాపేట సెక్టార్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఇంచార్జ్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్కాల గాల్‌రెడ్డి కోరాఉ. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రామిరెడ్డి, సందిల భాస్కర్ గౌడ్, కాకల ఉపేందర్, సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జస్వంత్, జెల్ల బిక్షపతి, గోపగాని యాదగిరిగౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, బెడదే వీరేశం, బొంగొని ఉప్పలయ్య, పాండవుల బిక్షపతి, మిట్ట కార్తీక్ పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో చెన్నూరి ఆగయ్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజాపేట మండలం దూదివెంకటాపురం గ్రామానికి చెందిన గొట్టిపాముల బిక్షపతి అనారోగ్యంతో మరణించగా కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు అందజేశారు. బీర్ల ఫౌండేషన్ సభ్యులు ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, గ్రామశాఖ అధ్యక్షులు వగల బిక్షపతి, చిమ్మి సత్యనారాయణ, నర్సింహులు, సోమరాజు, బాలరాజు, సంజీవ, మహేష్, రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు మంగ కృష్ణ, గోడిశెల శ్రీకాంత్, నగేష్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి 15 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఉత్త ప్రగల్భాలు పలికే నేతలు పిఎసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి 15రోజులు గడిచినప్పటికీ నేటి వరకు కాంటాలువేకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద కనీస సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ రేపాల శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంతో పాటు మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో వేములపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి దూరంలో ఉన్నటువంటి వేములపల్లి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇటువంటి సౌకర్యాలు లేకపోవడంతో తన వెంట తీసుకొని వచ్చిన కేకులను పంపిణీచేసి చేసి రైతులకు భోజనాలను తెప్పించి రైతులతో కలిసి బోజనం చేశారు. అనంతరం పిఎసిఎస్ ఛైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడి 24గంటల లోపు రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి ఎగుమతి చేయాలని కోరారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరినిమించి ఒకరు వ్యవసాయరంగంపై 18శాతం జిఎస్‌టి అమలు చేయడం 40శాతం డీజిల్ ఎరువుల ధరలు పెంచి 20శాతం మాత్రమే గిట్టుబాటు ధర పెంచడం రైతులపై పాలకులకు ఉన్నటువంటి ప్రేమకు నిదర్శనమన్నారు. రైతులు కొనుగోలు చేసే డీజిల్ ఎరువులు విత్తనాలపై ప్రభుత్వం రాయితీ కల్పించాలని కోరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా తమ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కార మార్గం కనుగొనేందుకు ముందుకు వచ్చి భోజన





సదుపాయం కల్పించి తమతోపాటు కలిసి భోజనం చేసిన మాజీ ఎంఎల్ఎ రేపాల శ్రీనివాస్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు అనిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నల్లబోతు సైతులు, పొలగాని చిన్నలింగయ్య, యారమాద ఆదిరెడ్డి, మాచనబోయిన కన్నయ్య, సింగం వెంకన్న, పొలగాని రమేష్, ఇరుగుదిండ్ల మైసయ్య, వెంకటమ్మ, దేవయ్య, కోట్ల సుధాకర్ రెడ్డి, నకిరెకంటి సూరయ్య, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురం మండలం కోసం జేఏసీ దీక్షల కొనసాగింపు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 249వ రోజు చుట్టూ ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. ఉపసర్పంచ్ గంజిపాడు చల్లురి చిన్న పోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, శ్యామలభాస్కర్, బోగ వెంకటయ్య, బోగ పాండు, చెన్నా నర్సింగరావు, బొద్దుల వెంకటేశం, కటకం పాండు, తుంగ బలరాజు, కటకం శ్రీనివాస్, బల్ల మురళి, కలకుంట్ల కొమురయ్య, గోళికిరణ్, బొమ్మ నరేష్, బల్ల నరహరి, కటకం నగేష్, కటకం గణేష్, కటకం శివ, గుర్రం సిద్ధిరాములు, గొట్టిపాముల శ్రీనివాస్, లెల్లెపటి పాపిరెడ్డి, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామల(జెఏసీ) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి వైద్య సేవల పర్యవేక్షణ

చింతపల్లి ,15ఎప్రిల్, ప్రభాతవార్త:


క్షేత్రస్థాయిలో ప్రజలకందే వైద్య సేవలపై పర్యవేక్షణ ఉండనుందని చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ అన్నారు. శనివారం చింతపల్లి విటి నగర్ పిహెచ్‌సిలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వంశికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపిపి భవానిక పవన్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌లలోమ ఈ కమిటిలుఏర్పాటు చేసి ప్రతి నెల 3వ శనివారం సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జన ఆరోగ్య సమితి కమిటిలో గ్రామీణ ప్రాంతాలలోని పల్లె దవఖానాలకు అక్కడి సర్పంచ్ చైర్ పర్సన్‌గావ్యవహరిస్తారని,వైద్యాధికారి కో చైర్‌పర్సన్‌గా ఉంటారన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆశ,ఎంపిహెచ్‌ఏ ఉంటారని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలలో కమిటి చైర్‌పర్సన్‌గా ఎంపిపి, కోచైర్‌పర్సన్‌గా డిప్యూటి డిఎంహెచ్‌ఓ ,సభ్య కార్యదర్శిగా అక్కడి వైద్యాధికారి ఉంటారన్నారు. ఈ కమిటిలు ఆరోగ్య కేంద్రాలలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకందే వైద్య సేవలపై ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి , వైద్య సేవల పర్యవేక్షణ సమయానికి ప్రజలకు వైద్య సేవలు అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రజలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా



ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జమీర్ చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం తిరుమలాపురం , బోత్యతండా , చింతపల్లి గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు సరైన సమయంలో అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి ప్రసాద్, ఎంపిడివో రాజు, ఎంఆర్ఓ విశాలాక్షి, ఈవిన్ మేనేజర్ ఉదయ్‌రాజ్, వైద్య సిబ్బంది, సూపర్వైజర్ విజయ,ఎఎన్ఎంలు , తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్లు గూడ మధుసూదన్ గౌడ్, ఎర్ర నిర్మల రవి, కొలిపాక స్వప్న వెంకటేష్, బండ మల్లేష్, శ్రీధర్‌రెడ్డి, యమగని జయమ్మ, అండెం జనపరెడ్డి, బత్తిని బిక్షపతి, గంగాధర్, మబ్బు యాదగిరితోపాటు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి డిసిసిబి చైర్మన్, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్, ఎంపీటీసీ పొన్నగని మహేష్, కొలుకొండ రాములు, గడ్డమీది మహోదయ్, కొండపల్లి మొగులాలు, మొగిలిపాక రవి, కొమ్మగల్ల దయాకర్, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమ్మాన్‌తోనే మహిళలకు సాధికారత

పెన్‌పహాడ్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా ఆజాది కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్‌తోనే మహిళలకు సాధికారత చేకూరుతుందని సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ మెయిల్ వర్సీలు వి. అప్పయ్య కే. ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో మహిళలకు ఈ పథకంపై అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో సబ్ బీపీఎం చలిగంటి కవి శ్రీలేఖ, ఎబీపీఎం చలిగంటి పుల్లయ్య, మహిళలు ప్రమీల, స్వప్న, అలివేలు, పిచ్చమ్మ, లక్ష్మమ్మ, యల్లమ్మ, జయ్యమ్మ, నాగమని తదితరులు పాల్గొన్నారు.

# 16 నుంచి పోరుబాట

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి సందర్బంగా ఏప్రిల్ 14 నుంచి మే 14వ తేదీ వరకు జరుగుతున్న ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి మే 3వరకు పాదయాత్ర, బైక్ ర్యాలీలతో ప్రచార యాత్ర, ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తూ ప్రభుత్వ రంగసంస్థలను కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెడుతూ దేశాన్ని దివాళా తీస్తున్నారని ఆరోపించారు. దేశ రాజ్యాంగ స్పూర్తికి భిన్నంగా, మతోన్మాద రాజకీయాల ద్వారా అధికారాన్ని కాపాడుకోవడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిత్యావసర సరుకుల ధరలను, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతుందని అన్నారు. నదీజలాలలో తెలంగాణకు దక్కాల్సిన వాటాను తేల్చకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలయిన డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, కెజీ టూ పిజి విద్య, నిరుద్యోగ భృతి, రైతులకు లక్ష రుణమాఫీ, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి నేటికీ చేయలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంను పూర్తిచేసి డిండికి లిఫ్టుద్వారా దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఈనెల 16వ తేదీ నుంచి డిండి ప్రాజెక్టు నుంచి సిపిఐ పార్టీ నిర్వహించే కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# గెలుపుకోసం కృషి చేయాలి బాలునాయక్

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ గెలుపుకొరకు ప్రతి ఒక్క కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సామరస్యంగా ఈనెల 21వ తేదీ నుంచి మండల వ్యాప్తంగా జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో టిపిసిసి సభ్యులు డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్‌నాయక్, ఎంఎ సిరాజ్‌ఖాన్, దూదిపాల శ్రీధర్ రెడ్డి,



వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, నాయిని మాధవరెడ్డి, జాల నర్సింహారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కంభంపాటి వెంకటయ్య, కొర్ర నాగరాజునాయక్, కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిలు, సర్పంచులు, ఖదీర్; సేవానాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకులను చితకబాదిన ఎస్ఐ

## -ఆధార్ కార్డు తీసుకుని రమ్మని దాడి

కరీంనగర్ క్రైం (ప్రభాతవార్త):

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టూ టౌన్ ఎస్ఐ ఆవుల తిరుపతి వ్యవహరించిన తీరు శనివారం వివాదాస్పదమైంది. ఆయన పనిచేసిన ప్రతి చోట వివాదాల పాలు అవుతూనే ఉన్నారు. అయితే ఇటీవల కాలంలో కరీంనగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు ఎస్ఐగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టారో లేదో ఓ కేసు విషయంలో యువకులను విచక్షణ రహితంగా బాదినట్లు తెలుస్తోంది. బాధితుల కథనం ప్రకారం ఈనెల 10న తమ స్నేహితుడు ఆత్మహత్య చేసుకుని బలవన్మరణానికి ప్పాల్పడ్డాడని, దీంతో హరీష్, రాజ్‌కుమార్, అనిల్, విజయ్, సిద్ధు, రాజులు కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లారు. గతంలో జరిగిన ఓ విషయమై అనిల్ అనే యువకుడిపై కొంత మంది దాడి చేశారు. దీంతో ఇరువర్గాల యువకులు పరస్పరం దాడి చేసి కొట్టుకున్నారు. ఈ విషయమై అవతలి వ్యక్తులు మరుసటి రోజు ఉదయం కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



ఆధార్‌కార్డులు తెచ్చిని చితకబాదాడు ..



ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు శుక్రవారం హరీష్, రాజ్‌కుమార్, అనిల్, విజయ్, సిద్ధు, రాజులపై దాడి ఘటనలో తమపై పోలీసు కేసు నమోదు అయ్యింది. ఆధార్‌కార్డులు తీసుకుని పోలీసు స్టేషన్‌కు రావాల్సిందిగా ఫోన్ ద్వారా తెలిపారు. శనివారం ఉదయం సదరు యువకులు కరీంనగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. పోలీసు స్టేషన్‌కు రమ్మని ఫోన్ వచ్చిందని తెలపడంతో ఎస్సై తిరుపతిని కలవాలని అక్కడ ఉన్న సిబ్బంది సూచించారు. ఎస్సైను కలిసేందుకు గదిలోకి వెళ్ళిన యువకులను విచక్షణ రహితంగా చితకబాది, అసభ్య పదజాలంతో దాదాపు గంట పాటు తమపై దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై టూ టౌన్ పోలీసులను వివరణ కోరేందుకు ప్రయత్నించిన స్పందించకపోవడం విశేషం.

# ఆరోగ్య పరిరక్షణనే ప్రభుత్వ ధ్యేయం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణ కోసం కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి నెల సమావేశాలు విధిగా నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించేటందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, డాక్టర్ స్రవంతి, ఎంపీటీసీ మామిడి రేవతి, పరందాములు, వాంకుడోత్ జ్యోతి సైదా, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీనివాస్, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త):



అనంతారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మామిడి ఎల్లమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆమె పార్థీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు పూలమాల వేసి నివాలులర్పించి, కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గొర్రెల పంపిణీ అమలు

### జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

సూర్యాపేట, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త):



జిల్లాలో గొర్రెల పంపిణీ అమలు జరిగేలా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పశుసంవర్ధక అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ మాట్లాడుతూ రెండో విడత కింద పథకం అమలు కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి ప్రభుత్వం ప్రారంభించిన వెంటనే జిల్లాలో గొర్రెల పంపిణీ జరిగేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ అన్నారు. గొర్రెల యూనిట్ పంపిణీ కొరకు లబ్ధిదారులకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రం బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, మొదలైన సర్టికెట్లను దరఖాస్తుతో పాటు సంబంధిత పశుసంవర్ధక అధికారికి సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## బిడ్డ పుట్టాక మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడు

తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త):

ప్రేమించాడు.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు.. ఒక బిడ్డకు జన్మనిచ్చిన తరువాత మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడు.. ఈ సంఘటన తిరుమలగిరి మండల కొంపెల్లి గ్రామంలో శనివారం జరిగింది. బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన లింగాల సాయి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన వడ్డేపల్లి దీపికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. ఒక బిడ్డకు జన్మనిచ్చిన తరువాత మరో యువతిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న దీపిక మహిళా సంఘాలను తీసుకొచ్చి సాయి ఇంటి ఎదుట నిరసన తెలపగా, అతను మహిళా సంఘాలపై దాడి చేశాడని ఆమె తెలిపింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సియస్సీ పేపాల్ డిజిటల్ విలేజ్ సెంటర్ ప్రారంభం



మోతె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: సీయస్సీ ఈ గవర్నెన్స్ ఆధ్వర్యంలో మండలంలోని కూడలి గ్రామంలో డిజిటల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నెన్స్ సూర్యాపేట జిల్లా అసిస్టెంట్ మేనేజర్ శ్రీ చరణ్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా లో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఎడ్యుకేషన్, స్కిల్, ఫైనాన్షియల్, ఆధార్, ఎలక్షన్, లేబర్, పెన్షన్, వైఫై చౌపల్ మొదలగు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సర్వీస్‌లు అందించబడునని కావున గ్రామ ప్రజలు ఈ యొక్క డిజిటల్ విలేజ్ పథకంను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ వెంకటచారి, ఎంపీఓ హరిసింగ్‌నాయక్, గ్రామ సర్పంచ్ పోనుగోటి నరసింహారావు, అల్ల తండా సర్పంచ్ ఖన్య, సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు హరిప్రసాద్, పంచాయితీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మోతె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిరికొండ పీఏసీయస్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదనరెడ్డి, ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, సీఈఓ అనంతరెడ్డి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



పండుగలు మతసామరస్యానికి ప్రతీకన టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, మాజీ వార్డు సభ్యురాలు మహ్మద్ ఫాతిమా బేగం అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన జహంగీర్ కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వతమ సారాంశం ఒక్కటేనని మనుషులంతా సోదరభావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జాహేద్, షాహేద్, ఆసిఫ్, షాహీన్, సత్యనారాయణగౌడ్, శివలింగం, అఫ్జల్, రియాజ్, యాకూబ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే బిఆర్ఎస్



చిట్యాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనటువంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం పట్టణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఢిల్లీలో ఈసారి వచ్చేది రైతు ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ బొందయ్య, నాయకులు సిలివేరు శేఖర్, జగన్, భిక్షంరెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, షీలా సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

## సమాజ సేవలో అర్యవైశ్యులు ముందు వరుసలో ఉంటారు



చిట్యాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: సమాజ సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందు వరుసలో ఉంటారని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక ఎంఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్ ముందుద ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ శాఖలు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండుతున్న ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు, కౌన్సిలర్ పందిరి గీత, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, పట్టణ అధ్యక్షుడు వాస విద్యాసాగర్, వాసవి క్లబ్ లెజెండ్ అధ్యక్షుడు పొద్దుటూరు శ్రీనివాసులు గుప్తా, కార్యదర్శి ఇమ్మడి వెంకన్న, కోశాధికారి మేడిశెట్టి ఉమాశంకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వనమా హైమా అరుంధతి, వనమా మౌనిక, సంఘం నాయకులు బుస శ్రీనివాస్, వనమా ప్రవీణ్, జెయారపు శివప్రసాద్, వేలుపల్లి రవీందర్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, కలకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ హెయిర్ స్టైల్ సెలూన్ ప్రారంభం



చిట్యాల రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అంశాల శ్రవణ్‌కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన పవన్ హెయిర్ స్టైల్ సెలూన్‌ను బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల ఆలోచనల మేరకు అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ, సరికొత్త డిజైన్లతో వారి మన్ననలు పొందుతూ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటం సత్తయ్య, గోలి గణేష్, కర్నాటి మల్లారెడ్డి, అంతటి రాజు, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, కూరాకుల సుధీర్, గోలి నరేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులరేషన్ చేయాలని సమ్మె



ఆలేరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఆలేరు మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ప్రొబేషనరీసం పూర్తి అయిన సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌కు శనివారం రోజున సమ్మె నోటీసు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్, డీపీఓకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ చేయనిచో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సమ్మె చేయాలని నిర్ణయించారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండలం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బీజేపి రిలే నిరాహార దీక్ష



ఆలేరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం 16వ రోజుకు చేరుకుంది. దీక్షలో కూర్చున్న బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశికంటి సంపత్, బీజేవైన్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోపరాజు అనిల్‌లకు కౌన్సిలర్ సంగు భూపతి సీనియర్ నాయకులు మల్‌రెడ్డి నరసింహారెడ్డి జూకంటి సిద్దులు పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కార్యదర్శి తునికి దశరథ అండర్‌పాస్ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కటకం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు జట్టాసిద్దులు, కల్లెం రాజు, వడ్డేమాన్ కిషన్, కుడికాల మురళి, కటకం వెంకటేష్, పత్తి రాములు, బండ శ్రీనివాస్, సముద్రాల సాయి, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

## సోమేశ్వర టెంపుల్‌కు నిధులు మంజూరు చేయాలని వినతి



ఆలేరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలో ఉన్న అతి ప్రాచీన దేవాలయం సోమేశ్వర ఆలయానికి అభివృద్ధికి నిధులు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్, కేంద్ర పర్యాటక శాఖ, సాంస్కృతిక, ఈశాన్యాల నష్టాలు అభివృద్ధి శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హైదరాబాద్ వారి కార్యాలయంలో శనివారం రోజున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాం సుందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, నాయకులు కొలను చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమల క్రిష్ణగౌడ్, శత్రునాయక్, కొలనుపాక సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, శ్రీ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

శాలిగౌరారం 15 ప్రభాతవార్త: మండలంలోని మాదారం కలాన్ గ్రామానికి నేడు తుంగతుర్తి ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్‌కుమార్ రానున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాదారం కలాన్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరై అక్కడ నుండి చిత్తలూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# జీఎస్టీ పరిమితిని పెంచాలి

## టాక్స్ ప్రాక్టిషనర్ల సెమినార్‌లో వక్తలు



*నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

దేశంలో చిరు వ్యాపారులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిమితిని 20 లక్షల నుండి 40 లక్షల వరకు పెంచినప్పటికీ తెలంగాణలో మాత్రం 20 లక్షల వరకు పరిమితి ఉందని తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టిషనర్ అధ్యక్షులు నగేశ్ రంగి అన్నారు.శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నల్గొండ టాక్స్ ప్రాక్టిషనర్అధ్యక్షులు ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో వక్తలు పలు సూచనలు చేశారు.దేశంలోని 28 రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో కూడా 40 లక్షల వరకు పరిమితిని పెంచి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా జీఎస్టీ అమలైన తర్వాత ప్రభుత్వం రోజుకో విధానాన్ని మార్చడం వల్ల టాక్స్ ప్రాక్టీషనర్లు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఇలాంటి ఇబ్బందులను అధి గమి ంచ ేం దు కు నార్కట్‌పల్లిలో జరిగిన సెమినార్లో నగేశ్ రంగి తో పాటు జీఎస్టీని మరియు అనేక రంగాలలో నిష్ణాతులైన సుబ్బారావు సెమినార్లో వర్క్స కాంట్రాక్ట్ పద్ధతిపై జీఎస్టీని ఎలా అమలు చేయాలో , ఏ విధంగా విధించాలో సంపూర్ణంగా వివరించారు.జీఎస్టీ విధానాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై దేశ వ్యాప్తంగా ఉన్న ట్యాక్స్ ప్రాక్టీస్ సమస్యలపై తేమలులో జరుగుతున్న ఇబ్బందులపై కంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సంపూర్ణంగా వివరించామని నగేష్ రంగి వివరించారు.కాగా ఈ సమావేశంలో ముఖ్యంగా వర్క్ కాంట్రాక్ట్ విధానంలో జీఎస్టీ అమలు తీరుపై సమగ్రంగా ప్రాక్టీషనర్స్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్ జాయింట్ కమిషనర్ పివి సుబ్బారావు, రాష్ట్ర సెక్రటరి సిద్దంశెట్టి శ్రీనివాస్ కోశాధికారి నెమ్మాని సోమేశ్వర్, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ గుప్తా, ఉపాధ్యక్షులు మాదగాని స్వామి, సెక్రటరి లలితా ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్, బాలాజి ప్రభాకర్ రెడ్డి, లింగయ్య, వినోద్ కుమార్, ఓరుగంటి సంతోషి, భవాని, రజిత, జ్యోతి, వినోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను కాపీకొట్టడం కాదు..హామీలను అమలు చేయండి

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం..బిఎల్అర్ జోడోయాత్రకు అపూర్వ స్పందన..

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలను చైతన్యపర్చేందుకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అధ్వర్యంలో నియోజకవర్గంలో చేపడుతున్న 2వ విడత హాత్‌సే..హాత్ జోడోయాత్రలో భాగంగా 10వ రోజు మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, ఎర్రావులపాడ్, కాల్వపల్లి, కాల్వపల్లితండా జరిగిన జోడోయాత్ర కార్యక్రమంలో ప్రముఖసామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పాల్గొనడంతో ప్రజలు కోలాటాలు, డప్పులు, మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అధ్యంతం ఉల్లాసంగా, ఉత్సాహంగా పార్టీ శ్రేణులు అందించే ప్రోత్సాహంతో అయన చేపట్టిన పాదయాత్ర అడుగడుగున ప్రజలు నీరాజనాలు పలికారు. అయన రోడ్డుకు ఇరువైపుల కూడిన జనాన్ని పలకరిస్తూ పంట పొలాల్లో సైతం కూలీలతో మాట్లాడి వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో బిఎల్అర్ సామాజిక దృప్పథంతో చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కాపీకొడుతున్నారని, బిఎల్అర్ బ్రదర్స్ అంటేనే భయపడుతున్న అధికార పార్టీ నాయకులు అధికారాన్ని వారి గుప్పిట్లో పెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస మర్యాద ఇవ్వడం



లేదన్నారు. బిఎల్అర్ ప్రజల మనిషి అని, అయనను చూసి అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అరకొర పనులు మంజూరు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టితే సహించేది లేదని, అధికార పార్టీ బెదిరింపులకు భయపడమని, పార్టీ కార్యకర్తలకు బిఎల్అర్ బ్రదర్స్ ఎల్లావేళాల అండగా



ఉంటారన్నారన్నారు. ఇందరమ్మ రాజ్యస్థాపనకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరు అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రజలు చెల్లించిన పన్నులతో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమపథకాలు అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకే చెందుతాయని, దీనిపై అడిగిన ప్రజలపై అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెడ సురేందర్‌రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరి బాలు, కోడిరెక్క ఇంద్రకుమార్, గుండు నరేందర్‌గౌడ్, తలకొప్పుల సైదులుమాదిగ, జంగిలి లిం గయ్య యాదవ్,బంటు వెంకన్న, మన్నెం వెంకట్‌రెడ్డి, సంజీవ్, షాబుద్దీన్, ఎంపిటిసి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది

**-ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి**

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణలో ఓటు అడిగే హక్కు ఒక బీఆర్ఎస్‌పార్టీకే ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం కేంద్రంలోని జయం ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ సునీతా మహేందర్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం మండల కేంద్రం నుండి ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున ర్యాలీలో సమావేశానికి కార్యకర్తలు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ఒక తెలంగాణలోనే ఉన్నాయని అన్నారు. 9 సంవత్సరాల్లో మండలంలో వర్షాకాలంలో పద 1688 ఎకరాలు పంట పండితే ఇప్పుడు 16 వేల ఎకరాల పండ పడుతుందన్నారు. పార్టీ ముందంజలో ఉంది కానీ ప్రచారంలో వెనకంగా ఉన్నామని అన్నారు. ములకలపల్లి నుండి ధర్మారం వరకు రోడ్డు కోసం రూ.3,37,50,000మంజూరు చేసినట్లు తెలిపారు. మల్కాపూర్ నుండి పొట్టి మరి తండ వరకు రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. తెచ్చింది మేమే ఇచ్చింది మేమే అని మాటలు చెప్పుకునే కాంగ్రెస్ వాళ్ళకు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో గ్యాస్ ధర నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు 100 సీట్లు రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఎమ్మెల్సీ డా.యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డమీద రవీందర్‌గౌడ్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నరసింమారెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ కమ్మిరిశెట్టి నర్సి ంహులు, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, కోమటిరెడ్డి సంతోష, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, అమలా బాలకృష్ణ, సురేష్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, డొంకెని మల్లేష్, కో.ఆప్షన్ రహమత్, ఏఎంసీ డైరెక్టర్లు బద్దు నాయక్, పత్తిపాటి మంజుల, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, నాయకులు గట్టు తేజశ్రీనిఖిల్, సాగర్ల పరమేష్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాసంగి ధాన్యం కొనుగోలుపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*



యాసంగి 2022 23 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను అధనపు కలెక్టర్ (రెవిన్యూ) భాస్కర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064కు ఫోన్ చేసి ధాన్యం కొనుగోళ్ళకు సంబందించిన సమస్యలు తెలుపవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైస్‌మిల్లులు యందు కాని ఎటువంటి సమస్యలు తలెత్తిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలిపిన వెంటనే సమస్యను నమోదు చేసుకొని సబంధిత అధికారి దృష్టికి తీసుకవెళ్లి సమస్య పరిష్కారం చేయనున్నట్లు వెల్లడించారు. కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పని చేస్తుందని కంట్రోల్ రూమ్‌లో పౌరసరఫరాల శాఖ, వ్యవసాయశాఖ, సహకారశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ సిబ్బంది ఉంటారని తెలిపారు. జిల్లాలో పిఏసిఎస్ ద్వారా 151, ఐకేపి ద్వారా 121 మొత్తం 272 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు గాను ఇప్పటికే ఐకేపి 82, పిఏసిఎస్ 55 మొత్తం 137 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ట్యాబ్ ఎంట్రీలు కూడా ఆన్‌లైన్‌లో నమోదుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మితగా కొనుగోలు కేంద్రాలు కూడా వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ యాసంగి సీజన్ నందు 8లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేసినట్లు, 272 కొనుగోలు కేంద్రాలకు 109 రైస్‌మిల్లులు ట్యాగింగ్ చేసినట్లు కొనుగోళ్లకు సంబంధించి రైతు వారీగా ట్యాబ్ ఎంట్రీ ఆన్‌లైన్‌లో ఓపియంఎస్ ద్వారా చేయటానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డియం నాగేశ్వర్‌రావు, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి.సుచరిత, మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**పిఏసిఎస్ కేంద్రాల ట్యాబ్ ఆపరేటర్‌లకు శిక్షణ:**

పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ట్యాబ్ ఆపరేటర్‌లకు ట్యాబ్ ఎంట్రీలు నమోదుపై జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ కొనుగోళ్లకు సంబంధించి రైతు వారీగా ట్యాబ్ ఎంట్రీలు ఆన్‌లైన్ ఓపియంఎస్‌లో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ నమోదు ప్రతి రోజు జరిగేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అధనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డియం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*



ముస్లింలకు పవిత్రమైన రంజా న్పండుగపం ˘మతసహానాన్ని కోరుకుంటూ అన్ని మతాల సారాంశం ఒ క్కటే ననంటూ ప్రబోధించిన అల్లాని స్మరిం చుకుంటూ ముస్లిం సోద ˘రులు ఉపవాస దీక్షలో ప్రా ర్థిస్తారని, రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ముస్లిం సోదరులకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో ధావత్-ఏ-ఇఫ్తార్ విందును మస్జిద్-ఎ అరా ఫత్(చిన్నమసీద్)లో ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు ఉపవాసాలను ఖర్జూరాలు, పండ్లు అందజేసి విరమింపచేశారు. ఈసందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేద ముస్లింలతో పాటు ముస్లిం పవిత్ర రంజాన్ సందర్భంగా ఉచితంగా దుస్తులు అందజేయడంతో పాటు వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఅర్ నాయకత్వంలోనే ముస్లింలకు న్యాయం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, కౌన్సిలర్లు సలీం, ఇలియాస్, ఉదయ్‌భాస్కర్, జావిద్, మాజీ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా, నాయకులు ఖాదర్, మదార్‌బాబా, మహ్మద్‌చౌవుస్, పాషా, అమృతం సత్యం, సైదిరెడ్డి పాల్గొన్నారు.